ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖం

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 22 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 36 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మెగా జాబ్ మేళా

నియామకపత్రాలు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి



# కలిసి నడుద్దాం.. నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం..

## జపాన్ వ్యాపారవేత్తలకు సీఎం రేవంత్ ఆహ్వానం!



జపాన్ :తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచ దేశాలకు తెలియజేశారు. జపాన్ పర్యటనలో భాగంగా ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్‌పోలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం పాల్గొంది. ఈ ఎక్స్‌పోలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్? పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. జపాన్‌తో ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా మార్చుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తెలంగాణ-జపాన్ భాగస్వామ్యంతో భవిష్యత్తు ప్రణాళికలకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.



## పకడ్బందీగా 'భూభారతి'

# అమలు చేస్తాం

'ధరణి'తో నష్టపోయిన రైతులందరికీ న్యాయం
చందంపేటను పైలెట్ మండలంగా ఎంపిక చేస్తాం
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



దేవరకొండ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్): 'భూభారతి' చట్టాన్ని పకడ్బందీగా అమ లు చేస్తామని, ధరణితో నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం చందంపేట మండల కేంద్రంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని నాలుగు మం డలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని జూన్ 2 నుంచి ఇక్కడి భూసమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. చందం పేటను పైలెట్

# ఇస్రో ఖాతాలో మరో ఘనత.

## స్పేడెక్స్ రెండో డాకింగ్ ప్రక్రియ సక్సెస్..

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో మరో కీలక ముందడుగు పడింది. తొలి ప్రయోగంలో అంతరిక్షంలోనే ఉపగ్రహాలను అనుసంధానం చేసిన శాస్త్రవేత్తలు.. రెండో డాకింగ్ ప్రక్రియను కూడా సక్సెస్‌ఫుల్ గా పూర్తి చేశారు. ఈ విషయాన్ని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. "ఉపగ్రహాల రెండవ డాకింగ్ విజయవంతంగా పూర్తయిందని తెలియజేయడానికి సంతోషంగా ఉంది" అని పేర్కొంటూ కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% వేదికగా ఇలా ట్వీట్ చేశారు.

"స్పేస్-బేస్డ్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ మిషన్‌ను 60 ద్వారా డిసెంబర్ 30, 2024న ప్రయోగించాం. ఈ మిషన్‌లో భాగంగా ఇస్రో శాస్త్రవేత్తలు జనవరి 16, 2025న అంతరిక్షంలో తొలిసారి ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసి సృష్టించారు. అనంతరం మార్చి 13, 2025న ఉదయం 9:20 గంటలకు అన్‌డాక్ చేశాం"



## భవిష్యత్ లో వ్యవసాయ రంగాన్ని

# యాంత్రీకరిస్తాం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**నిజామాబాద్ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)** భవిష్యత్ లో వ్యవసాయ రంగాన్ని యాంత్రీక రిస్తా మని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు వచ్చే ల పంటల సాగు చేయాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూ చన తోనే నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాట యిందన్నారు. త్వరలోనే రైతు భరోసా రైతు ఖాతా ల్లో వేస్తామని తెలిపారు. సోమ వారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో రైతు మహోత్సవ కార్యక్రమానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వ రరావు, జిల్లా ఇన్చార్జ్ మంత్రికి జూపల్లి, రాష్ట్ర ప్రభుత్వ సలహాహాదారులు షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమం తు, టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యేలు

# ఇక బంగారం కొనలేం

## ఈ వారంలోనే లక్ష దాటేందుకు పరుగులు

ముంబై : తులం బంగారం కొనాలంటే లకారాన్ని దగ్గర పెట్టుకోవడానికి మానసికంగా సిద్ధంగా ఉండండి. ఎందుకంటే పసిడి ధర టాప్‌గేర్‌లో దూసుకుపోతోంది. అందరు అనుకున్నట్లుగానే బంగారం ధర లక్ష మార్కుకు చేరుకునేందుకు అతివేగంగా పరుగులు తీస్తున్నది%ొ%నేడు బంగారం ధర భారీగా పెరిగింది.. దాదాపు రూ.950 మేర ధర పెరిగింది. హైదరాబాద్ లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాముల ధర రూ.99,500 కి చేరింది. దాదాపు 15 రోజుల్లోనే రూ.7,130 మేర ధర పెరిగింది. ఏప్రిల్ 7వ తేదీన 10 గ్రాములు రూ. 91,420 ఉండగా.. శనివారం



# ఏసీబీ వలలో ఐదుగురు అధికారులు

**మణుగూర్‌లో భూవివాదం.. రూ.4 లక్షల డిమాండ్ చేసిన సీఐ అరెస్ట్**
**సీఐ తరపున లంచం తీసుకుంటూ పట్టుబడ్డ బిగ్‌టీవీ విలేకరి గోపి**
**జనగామ, మేడ్చల్, నిజామాబాద్ జిల్లాల్లో మరో నలుగురు అధికారుల పట్టివేత**

మణుగూర్ టౌన్/ చిలుపూర్/ ఆర్మూర్, ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్): రాష్ట్రంలోని నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో లంచం కోసం కక్కుర్తి పడ్డ ఐదుగురు అధికారులు ఏసీబీ వలలో చిక్కారు. భద్రాది-కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్టమల్లారంలో కొందరు ప్రభుత్వభూమిని కబ్జాచేసి ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు మణుగూరు సీఐ సతీశ్ కుమార్ కేసు నమోదు చేశారు. ఇదే కేసులో మణుగూరు

# కలిసి నడుద్దాం..
# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం..

తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం

తెలంగాణ రాష్ట్రంలో సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ఉన్నాయని జపాన్ కంపెనీలకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉత్పత్తులు తయారు చేసి భారత మార్కెట్‌తో పాటు ఇతర దేశాలకు ఎగుమతులు చేయవచ్చని జపాన్ కంపెనీలకు సూచించారు. దీంతో తెలంగాణ%-%జపాన్ సంబంధాలు మరింత బలపడతాయని, ఒసాకా బేలో ఉదయించే సూర్యోదయంలా కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని సీఎం అన్నారు. ఒసాకాతో పాటు ప్రపంచంతో కలిసి నవ ప్రపంచాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

తెలంగాణ ఇప్పటికే ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, టెక్స్టైల్స్ రంగాల్లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ సమీపంలో 30 వేల ఎకరాల్లో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణంలో ఉందని, ఇది ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ ఆధారంగా రూపుదిద్దుకుంటోందన్నారు. ఈ సిటీలో మారుబెని కార్పొరేషన్‌తో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రాజధాని సమీపంలో ఓడరేవులతో అనుసంధానించేలా డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇది ఎగుమతులకు మార్గాన్ని వేగవంతం చేస్తుందని వెల్లడించారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా నది తీరాన్ని అర్బన్ గ్రీన్‌వేగా అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాల నుండి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నైపుణ్య శిక్షణతో పాటు క్రమశిక్షణకు అద్దంపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేసిందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను పెంచడంలో కీలకంగా నిలుస్తుందని ఆయన వివరించారు.

# మెగా జాబ్ మేళా

**మధిర (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయిందని, కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి దక్కింది. ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం భట్టి నియామకపత్రాలు అందజేశారు.

మెగా జాబ్ మేళా కార్యక్రమంలో బట్టి విక్రమార్క మాట్లాడుతూ%ూ% 'తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయింది. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాం. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పిస్తున్నాం. ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు. అయిదు మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. మధిర జాబ్ మేళా ద్వారా అయిదు మందికి ఒకేరోజు ఉపాధి లభించింది. రాష్ట్ర వనరులు, రాష్ట్ర భవిష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటుంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలి. ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు. యువత మత్తు పదార్థాలు, సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలి. చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా యువత చూసుకోవాలి' అని అన్నారు.

# భవిష్యత్ లో వ్యవసాయ రంగాన్ని యాంత్రీకరిస్తాం

దన్పాల్ సూర్య నారాయణ, పైడి రాకేష్ రెడ్డి, పోచారం శ్రీని వాస్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్ , జాతీ య బోర్డు చైర్మన్ పల్లె గంగారె డ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ముఖ్య అతి థిలుగా హాజ రయ్యారు.

జిల్లా కు వ్యవసాయ కళాశాల మంజూరు చేస్తాం %ూ% మంత్రి తుమ్మల

ఈ సభలో తుమ్మల మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిజామాబాద్ జిల్లా కు వ్యవసాయ కళాశాల మంజూరు చేస్తా మని తెలిపారు. తెలంగాణ లో సాగయ్యేప్రతి పంటకు కనీస మద్దతు ధర అమలు చేస్తామన్నారు షుగర్ ఫ్యాక్టరీలు పునరు ద్దరి స్తామని మంత్రి తెలిపారు. పసుపు బోర్డు లోరైతులకు ఉపయుక్తంగా కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికి
కష్టాలున్నా రూ 33 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. డ్రిప్ వ్యవసాయం చేసే రైతు లందరికీ ఏడదిగితే అది నిజామాబాదు జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి అం దజేస్తామన్నారు.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి రాష్ట్రం లో రైతు సంక్షేమ పథకాలకు సహ యం చేయాలని అడి గాం..అందుకు సానుకూల స్పందన వచ్చిందని మంత్రి తుమ్మల తెలిపారు.

వడ గండ్ల వానలు తదితర కార ణాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరి హారం కూడా త్వరలోనే అందజేస్తాం.రైతులు శాస్త్రవేత్తల సూచనలక నుగుణంగా సాగు చేస్తూ రైతు మహోత్సవవాన్ని సద్వినియోగం చేసుకోం దని మంత్రి తుమ్మల రైతులని కోరారు. యేటా పంటలను ఎంఎస్ పీకి కొని తక్కువ ధరకు కొని అమ్ము తూ నష్టపోతున్నా రైతు లు పండించే జొన్న, మక్క తదితర ఏ పంటనైనా కొంటామని తెలిపారు. ఆయిల్ ఫాం పంట వేయండి..ప్రభుత్వ సహ కారం ఉంటుంది..24 గంటల్లో కొని 24 గంటల్లో డబ్బులు మీ ఖాతాల్లో వేయిస్తామని మంత్రి తెలిపారు. ఆదాయం ఉన్న పంటలను పండించండి..ప్రకృతి, క్రిమి కీటకాలు వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తు న్నా వారినిఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు.

పెండింగ్ లో ఉన్న ఎంఎస్పీ, బోనస్ రెండు రోజుల్లో అకౌంట్లో వేస్తాం. %-% మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎంఎస్పీ, బోనస్ విషయంలో రెండు రోజుల్లో రైతుల అకౌంట్లో అకౌంట్లలో వేస్తమని నీటి పారుదల,సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి గన్నీ బ్యాగుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించి ప్రత్యేక చర్యలు చేపడతామన్నా రు. రైతుల్లో చైతన్యం అవగాహన పెంచేందుకు రైతు మహో త్సవం ఏర్పాటని అన్నారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజె క్టులకు గత ప్రభుత్వం 1.81 కోట్లు ఖర్చు పెట్టినా ఒక్క ఎకరానికి నీరివ్వ లేదు. ఒకటి రెండు నెలల్లో పనులు ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేస్తా మన్నారు.

నెలాఖరులోపు టెండర్లు పిలిచి నిజాం సాగ ర్ పూడిక తీయించి ఆయ కట్టుకు నీరందిస్తామ న్నారు. గుత్ప ఎత్తిపోతల ఎక్స్టెన్షన్ కు నిధులిచ్చి పూర్తి చేస్తాం..చెక్ డ్యాంలు అవసరమైన చోట నిర్మించి పూర్తి చేయిస్తామని ఉత్తంకుమార్ రెడ్డి తెలిపా రు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరం దించేలా చర్యలు చేపడుతున్నామని అన్నా రు.సన్నరకం బియ్యం రేషన్ షాపుల ద్వారా ఎక్కడా లేని విధంగా రూ 3 కోట్ల పది లక్షల మందికి తెలంగాణలో ఇస్తున్నా మని తెలిపారు. గత బిఆ ర్ఎస్ లక్ష కోట్లతో మొదలు పెట్టిన కాళేశ్వరం నిరుప యోగంగా ఉన్నా రికార్డు స్థాయిలో రైతులు పంటలు పండించారు.దేశంలో ఎక్క డా లేని విధంగా తెలంగాణ లో 281 లక్షల మెట్రిక్ టన్నులు పండించిన ఘన త రైతులది రైతు ప్రభు త్వానిదన్నారు. తెలంగా ణలో సమర్ధవంతంగా ధా న్యం కొనుగోలు ప్రక్రి య. ఎక్కడైనా లోపాలు జరిగితే నా దృష్టికి తీసుకురండని మంత్రి చెప్పారు.రైతు మహోత్సవం కార్యక్రమంలో అతిథులు మాట్లాడిన అనంతరం రైతు మహోత్సవంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రులు సందర్శించి రైతులతో మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీగా 'భూభారతి' అమలు చేస్తాం

మండలంగా ఎంపిక చేస్తామన్నారు. సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదని కంభాలపల్లి, పొగిళ్ల, తెల్‌దేవరపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులు, రైతులు మంత్రి దృష్టికి తీసుకురాగా, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణితో మోసం చేసిందన్నారు. 'భూభారతి'తో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని మంత్రి హామీ ఇచ్చిరు. గతంలో పట్టాలు ఇచ్చిన డీలిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి అవగాహన పెంచుకొని రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఏఎస్పీ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ మండలానికి సర్వేయర్‌ను నియమించాలి: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

ప్రతీ మండలానికి ఒక సర్వేయర్‌ను నియమించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని ప్రారంభించడంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. కొన్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేశారన్నారు. క్షేత్రస్థాయిలో భూములు ఉన్నవారికి పట్టాలు ఇవ్వడం, ఆన్‌లైన్‌లో నమోదు వంటివి పూర్తిచేసి సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు.

డీఫారెస్ట్ భూములు ఇచ్చారు, పాస్‌పుస్తకాలు ఇవ్వలేదు: శేఖర్‌రెడ్డి, రైతు కంభాలపల్లి

నాగార్జునసాగర్‌లో ముంపునకు గురికాగా, చందంపేట మండలంలోని కంభాలపల్లిలో అప్పటి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని ఇచ్చింది. అప్పటి నుంచి భూమిని సాగు చేసుకుంటున్నాం. కానీ అటవీశాఖ అధికారులు భూమిని సాగు చేసుకోనివ్వడంలేదు. భూమిపై హక్కులు, పత్రాలు, పాస్‌పుస్తకాలు అందజేసి న్యాయం చేయాలి. భూభారతితో సమస్య పరిష్కారం అవుతుందని ఆశతో ఉన్నాం.

గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి : ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని ఏర్పాటు చేసి రైతులను మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి భూసమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

బ్లాక్‌లో ఉన్న ఆరు గ్రామాల్లో సమస్యల పరిష్కారం : నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2027లో వచ్చిన ధరణి లో చందంపేట మండలంలోని ఆరు గ్రామాలు బ్లాక్ లో ఉన్నాయని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూభారతితో ఈ సమస్యకు పరిష్కారం చూపుతున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూభారతి ద్వారా తహసీల్దార్ మండల కేంద్రంలోనే అన్ని సమస్యలు 70శాతం పూర్తవుతాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించుకోవాలని రైతులను కోరారు.

భూసమస్యలన్నీ పరిష్కరించాలి : ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి భూసమస్యలన్నీ పరిష్కరించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రైతుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. భూభారతితో డీఫారెస్ట్, అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం పూర్తయితే దేవరకొండ నియోజకవర్గంలోని 1.50లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రూ.1,800కోట్లను డిండి ప్రాజెక్టు నిర్మాణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు.

# ఏసీబీ వలలో ఐదుగురు అధికారులు

వాసి బేతంచర్ల వెంకటేశ్వరరావు, ఆయన మేనల్లుడు శ్రీనివాసలకు పోలీసస్టేషన్‌కు పిలిపించి.. కేసు పెట్టకుండా ఉండాలంటే రూ.4 లక్షలు లంచం అడిగారు. ఏసీబీ అధికారుల సూచన మేర కు సోమవారం సీఐకి మధ్యవర్తిగా వ్యవహరించిన బిగ్‌టీవీ విలేకరి గోపికి బాధితులు రూ.లక్ష నగదు అందజేశారు. అక్కడే మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు.. గోపిని, సీఐ సతీషకుమార్‌ను అరెస్ట్ చేశారు. కాగా, జనగామ జిల్లా చిలుపూర్‌కు చెందిన లింగయ్య, రాజయ్యలు మరణించిన తన తండ్రి పేరిట ఉన్న 1.23 ఎకరాల భూమిపై వారసత్వ పట్టా ఇవ్వాలని పలుమార్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) వినీత్‌కుమార్‌ను కోరారు.ఆయన లంచం డిమాండ్ చేయ డంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం బాధితుల నుంచి రూ.26 వేల నగదు తీసుకుంటున్న ఆర్ఐ వినీత్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం డొంకేశ్వర్‌కు చెందిన కాంట్రాక్టర్‌కు సీసీరోడ్డు పనులకు రూ.4.70 లక్షల బిల్లులు క్లియర్ కావాల్సి ఉంది. వాటిని క్లియర్ చేయడానికి ఆర్మూర్ పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసశర్మ రూ.7,500 లంచం డిమాండ్ చేశారు. దీంతో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం కాంట్రాక్టర్ నుంచి రూ.7వేలు తీసుకుంటున్న శ్రీనివాస శర్మను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అలాగే, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో కాంట్రాక్టర్‌కు రోడ్డు నిర్మాణానికి గాను జీఎస్టీ మినహా రూ.8.50 లక్షలు చెల్లించాలి. ఆ బిల్లు మంజూరుకు లంచం ఇవ్వాలని కాంట్రాక్టర్‌ను మున్సిపల్ డీఈఈ రఘు డిమాండ్‌చేశారు. దీంతో కాంట్రాక్టర్.. ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం డీఈఈ సూచన మేరకు వర్క్ఇన్‌స్పెక్టర్ సురేశ్‌కు కాంట్రాక్టర్ రూ.లక్ష నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. డీఈఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లపై కేసులు నమోదు చేశారు.



# ఇక బంగారం కొనలేం

10 గ్రాములు రూ.98,550 చేరింది.. ఈ వారంలోనూ బంగారం ధర పెరిగే ఛాన్స్ ఉందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.. 30న అక్షయ తృతీయకు లక్ష దాటొచ్చని అంచనా వేస్తున్నారు.

బంగారం ఎడాపెడా పెరగడానికి ఒకే ఒక్క బాధ్యుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఒకవైపు సుంకాలతో బాదేస్తున్న ట్రంప్, మరోవైపు తమదేశంలోని సెంట్రల్ బ్యాంక్‌ను కూడా టెన్షన్ పెడుతున్నారు. ట్రంప్ తీరుతో గోల్డ్‌పై పెట్టుబడికే ఇన్వెస్టర్లు మొగ్గుచూపుతున్నారు. బంగారం ధరలు ఇంకా పెరిగే ఛాన్స్ ఉందని మార్గెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి..

ప్రస్తుత ధరలు ఎలా ఉన్నాయంటే
హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.99వేల 500గా ఉంది. 22 క్యారెట్ల ధర 97510
విజయవాడలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99500, 22 క్యారెట్ల ధర 97510
ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.98,500గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,300 లుగా ఉంది.
ముంబైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ.98,350గా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ.90,150గా ఉంది.
కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 98,350, 22 క్యారెట్ల ధర 90,150 రూపాయలుగా ఉంది.
చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.98,350గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.90,150గా ఉంది.
వెండి కిలో ధర కూడా రూ.1000 మేర పెరిగి లక్ష మార్కును దాటింది. ప్రస్తుతం కెజీ వెండి ఒక లక్ష ఒక వేయిగా ఉంది.

# ఇస్రో ఖాతాలో మరో ఘనత.

అని ఎక్స్ పోస్ట్ ద్వారా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ మిషన్ కింద రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు జరగనున్నట్లు వెల్లడించారు.

మార్చి 13న, ఇస్రో తన మిషన్ లో భాగంగా స్పేస్ డీ-డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మన దేశం సొంతంగా అంతరిక్ష నౌకలు డాక్ చేయడానికి వీలు కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. భూమి నుంచి నావిగేషన్ చేయాల్సిన అవసరం లేకుండా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. చంద్రయాన్-4, 2035 కల్లా అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం, మానవ సహిత అంతరిక్ష మిషన్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు ఈ సాంకేతికత చాలా అవసరం.

మిషన్ ప్రయోజనాలు

భారతదేశం 2035 లో తన సొంత అంతరిక్ష కేంద్రాన్ని స్థాపించాలని యోచిస్తోంది. ఈ మిషన్ విజయం దీనికి చాలా కీలకం. భారత అంతరిక్ష కేంద్రంలో ఐదు మాడ్యూళ్లు ఉంటాయి, వీటిని అంతరిక్షంలోకి తీసుకువస్తారు. వీటిలో మొదటి మాడ్యూల్ 2028 లో ప్రారంభమవుతుంది.

ఈ మిషన్ చంద్రయాన్-4 వంటి మానవ సహిత అంతరిక్ష ప్రాజెక్టులకు కూడా ముఖ్యమైనది. ఉపగ్రహ మరమ్మత్తు, ఇంధనం నింపడం, శిథిలాల తొలగింపు వంటి పనులు పూర్తిచేసేందుకు ఈ టెక్నాలజీ ఉపకరిస్తుంది.

ఒకేసారి ప్రయోగించలేని భారీ అంతరిక్ష నౌకలు, పరికరాలు అవసరమయ్యే మిషన్లకు ఈ సాంకేతికత చాలా ముఖ్యమైనది.

# సాగర్, శ్రీరాంసాగర్ పరిశీలనకు ఎన్‌డీఎస్ఏ

## సమ్మతి తెలిపిన చైర్మన్ అనిల్‌జైన్



**హైదరాబాద్, ఏప్రిల్ 21**

శ్రీశైలంతో పాటు నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులను పరిశీలించడానికి జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) సమ్మతి తెలిపింది. శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించడానికి వస్తున్న ఎన్‌డీఎసఏ చైర్మన్ అనిల్‌జైన్‌ను సాగర్, శ్రీరాంసాగర్‌లు కూడా పరిశీలించేలా విజప్తి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఎన్‌డీఎసఏకు తెలంగాణ ఈఎన్‌సీ (జనరల్) జి.అనిల్ కుమార్ లేఖ రాశారు. సాగర్, శ్రీరాంసాగర్‌లను పరిశీలించడానికి వీలుగా అదనంగా ఒక రోజు కేటాయిస్తామని, షెడ్యూల్‌ను ఖరారు చేసి, సమాచారం ఇవ్వాలని ఎన్‌డీఎసఏ కార్యాలయం తెలంగాణకు బదులిచ్చింది. ఇదివరకు ఉన్న షెడ్యూల్ ప్రకారం ఈనెల 28న విజయవాడకు చేరుకొని, ఏపీలో డ్యామ్ సేఫ్టీ అధికారులతో ఏపీ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో అనిల్‌జైన్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఈనెల 29న శ్రీశైలం డ్యామ్‌ను పరిశీలించనున్నారు. 30న హైదరాబాద్‌లో తెలంగాణ అధికారులతో సమావేశం జరగాల్సి ఉండగా... దీన్ని మార్చనున్నారు. 30న నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్‌లను పరిశీలించాక... మే 1న హైదరాబాద్‌లో స్టేట్ డ్యామ్ సేఫ్టీ అధికారులతో సమావేశం అయ్యేలా షెడ్యూల్‌లో మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది.

శ్రీరాంసాగర్ గేట్లన్నీ జల్లెడ పట్టండి : మంత్రి ఉత్తమ్

తుంగభద్ర డ్యామ్ గేటు దుర్ఘటన నేపథ్యంలో రాష్ట్రంలో 50ఏళ్లు నిండిన ప్రాజెక్టుల గేట్లను పరిశీలించాలని ప్రముఖ ఇంజనీర్ కన్నయ్యనాయుడు సూచనతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. 1963లో నిర్మించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్ల మన్నికపై సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు నిర్దేశించారు. ఈ మేరకు ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్‌కుమార్‌కు మంత్రి లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ గేటును నిశితంగా పరిశీలించి, లోపాలుంటే కొత్త గేట్లు పెట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు.

# లగచర్ల భూసేకరణ సరైనదే!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : లగచర్ల వంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. చట్ట ప్రకారం భూ సేకరణకు ప్రభుత్వ ఏజెన్సీలు ఉత్తర్వులు జారీ చేసిన మాట నిజమేనని, అయితే పోలీసు అధికారులు మాత్రం ఈ విషయంలో వ్యవహరించిన తీరు సరిగాలేదని ఎన్‌హెచ్‌ఆర్సీ వ్యాఖ్యానించింది. లాక్‌పలోనూ, సీఐ కార్యాలయంలోనూ సీసీ టీవీ కెమెరాలు పని చేయలేదని, రాత్రంతా గ్రామస్థులను పరిగి పోలీసు స్టేషన్‌లో ఉంచి చితక బాదారని, ఆ విషయం మెజిస్ట్రేట్ ముందు చెప్పకూడదని హెచ్చరించారని, ఎన్‌హెచ్‌ఆర్సీ గతవారం రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన నోటీసుల్లో పేర్కొంది. పరిగి పోలీసు స్టేషన్‌లో గ్రామస్థులను నిర్బంధించిన విషయాన్ని జనరల్ డైరీలోనూ ప్రస్తావించలేదని, బీఆర్ఎస్, బీజేపీ పార్టీకి చెందిన వారినే పోలీసులు అత్యధికంగా అరెస్టు చేశారని, ఒక్క కాంగ్రెస్ మద్దతుదారుని కూడా అరెస్టు చేయలేదని తెలిపింది.

అధికారులపై దాడులు చేయని అమాయకపు గ్రామస్థులపై చర్యలు తీసుకోరాదని ఎన్‌హెచ్‌ఆర్సీ స్పష్టం చేసింది. లగచర్ల గ్రామానికి చెందిన జర్పులా దేవితో పాటు మరో 11 మంది చేసిన ఫిర్యాదు ఆధారంగా ఎన్‌హెచ్‌ఆర్సీ దర్యాప్తును ప్రారంభించింది. ఈ భూమిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన ప్రజలు సాగు చేసుకుంటున్నారని, గత నాలుగైదు నెలలుగా ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేపడుతున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా ఎన్‌హెచ్‌ఆర్సీ బృందం సంఘటన స్థలాన్ని, చుట్టుపక్కల ఉన్న గ్రామాలను సందర్శించిందని, సంగారెడ్డి, చర్లపల్లి జైళ్లలో ఉన్న వారిని కూడా విచారించిందని కమిషన్ వెల్లడించింది. జిల్లా కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారులపై గ్రామస్థులు దాడి చేసిన విషయంలో అధికార వర్గాలు సాక్ష్యాధారాలు సమర్పించినట్లు కమిషన్ చెప్పింది. చట్టబద్ధమైన మార్గదర్శక సూత్రాలను అనుసరించక పోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఎన్‌హెచ్‌ఆర్సీ అభిప్రాయపడింది.

# భూ నిర్వాసితుల ప్రాంతంలో సిపిఎం పాదయాత్ర...

**2013 భూ చట్టం అమలుచేయాలి...**
**ఆ ప్రాంతంలో అద్దె కు వున్న వారికి ప్రభుత్వం స్థలం ఇవ్వాలి...**
**నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలోని మున్నేరు వరద నుంచి నగరాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్వాసితులకు 2013 సంవత్సరం ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, లేనియెడల వాళ్ళు అంతా ఆందోళన బాటలో నడుస్తారు అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం కాల్వడ్డు మంచికంటి నగర్ నుంచి మున్నేరు వరకు భూ నిర్వాసితుల ప్రాంతంలో సిపిఎం పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ నిర్వాసితులకు న్యాయం తగిన న్యాయం చేయడంలో అధికారులు ఒక తీరుగా, మంత్రులు ఒక తీరుగా వ్యవహరిస్తున్నారు అని తెలిపారు. ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు నగరంలోనే ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు, ఇల్లు కట్టించి ఇవ్వాలని, అదే విధంగా 2013 వ సంవత్సరం భూ చట్టం అమలుచేయాలి అని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో అద్దె కు వుంటున్న అర్హులైన పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. మరోవైపు నిర్వాసితులకు భూమి ఇవ్వడానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం వద్ద రైతుల భూములు లాక్కుంటే సహించేది లేదని హెచ్చరించారు. రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి 2013 చట్టం కింద నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకోవైపు తీగల వంతెన కోసం 100 కుటుంబాలు నష్టపోతున్నారు. అని వారికి కూడా తగిన విధంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు తీగల వంతెన దాదాపు నయా బజార్ వరకు రావడంతో అక్కడ చిరు షాపుల యాజమానులు నష్టపోతారని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు రాబోయే కాలంలో ఈ సమస్యపై దశలవారీగా ఆందోళనలు చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు జబ్బర్, ఎస్ కే మీరా, ఎస్ నవీన్ రెడ్డి, సిపిఎం పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భుక్యా



శ్రీనువాసురావు, సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగులు మీరా, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు,జై వెంకన్న బాబు, కూరపాటి శ్రీను, షేక్ సైదులు,షేక్ హిమామ్, షేక్ ఖాసిం,ఎర్ర రంజిత్ కుమార్ , శీలం వీరబాబు, యర్రా మల్లికార్జున్ ,షేక్ బాబు, షేక్ అమీనా, కన్నె కంటి శ్రీనివాసచారి, రంగారావు, సిద్ధల రాజు, డి శంకర్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జం రాబిన్ కుటుంబ సభ్యులకి 50,కెజీల బియ్యం వితరణ..



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్21 / వైరా (అక్షరంన్యూస్)**

వైరా మునిసిపాలిటీ 1 వ వార్డ్ లో వైరా మున్సిపాల్టీ ట్రాక్టర్ డ్రైవర్ గా నిధులు నిర్వహిస్తున్న బెజ్జం బాలస్వామి వీరు కుమారుడు అయిన బెజ్జం రాబిన్ గత నెలలో వైరా చెరువు లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువు లోజారి ప్రాణాలు కోల్పోయాడు వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు 50 కేజీల బియ్యం సహాయం చేశారు. కార్యక్రమంలో రాబిన్ తాత అయిన దాసరి నాగేశ్వరావు మున్సిపాల్టీ లో పని చేస్తున్నారు. వీరితో పాటు 1 వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు దుగ్గిరాల జకోబు, బూడిగి వెంకన్న, రాయపూడి రాజేష్, కడారు రాకేష్,రాయపూడి కన్నయ్య, వనమా క్రాంతి, చల్లా కిట్టయ్య,చింతపల్లి విజయ్, ముత్తలాల ప్రవీణ్, కోపేలా మనోజ్,చారి తదితరులు పాల్గొన్నారు...

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21/తల్లాడ (అక్షరంన్యూస్ )**

తల్లాడ మండలంలో పలుచోట్ల ఇటీవలకాలంలో అకాల వర్షాలకు వరి మిరప మొక్కజొన్న వంటలకు విపరీతంగా నష్టం వాటిల్లింది. సోమవారం తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో గోపాలపేటలో తడిచిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు మాట్లాడుతూ మండలంలో అనేక చోట్ల ఇటీవల కరిసిన భారీ వర్షాలకు విపరీతంగా నష్టపోయారని నష్టపోయిన రైతాంగాన్ని వ్యవసాయ శాఖ నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు సెంటర్ల వద్ద తార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలని ధాన్యానికి సరిపోను గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొడ్డ పిన్ని పాపయ్య పారసాని వెంకటయ్య చల్లగొండ కృష్ణయ్య పారసాని సత్యనారాయణ దిరిసాల రవి సుబ్బారావు దొడ్డ పిన్ని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడే సందర్భంగా 200 బండ్లుతోటూ వీలర్ ర్యాలీ - వై విక్రమ్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)**

మే 1వ తారీఖున ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మం బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ నుంచి సిఐటియు ఆధ్వర్యంలో 200 బండ్లతో టూ వీలర్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వై విక్రమ్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన మార్కెట్ హమాలీ సమావేశం వై విక్రమ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కనీస వేతన చట్టాలను అమలు చేయకుండా వారి హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడు చట్టాలను తీసుకురావడం దుర్మార్గమని,

ఈ లేబర్ కూడా చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులంతా దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో కార్మికులంతా ఐక్యమై మిలిటెంట్ ఉద్యమాలు చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అమెరికా నగరంలోని చికాగో పట్టణంలో ఆనాడు కార్మికులు చిందించిన రక్తంలో నుంచి పుట్టిన ఈ కార్మిక జెండా కార్మిక వర్గానికి అండ అని ఆ అమరవీరుల స్ఫూర్తితో ఈ మేడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్మికుడు జయప్రదం చేయాలని కోరారు ఖమ్మం నగరంలో ఈ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి క్యాడర్ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో ఉన్నటువంటి అసంఘటిత కార్మికులు కనీస వేతనాలు లేక, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, పని గంటలు పెరిగి వారిపై పని ఒత్తిడి పెరుగుతుందని, దాంతోపాటు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల వల్ల వచ్చే వేతనాలు సరిపోక ఆర్థికంగా కార్మికులకు కృంగిపోతున్నారని అన్నారు. కార్మికులు ఈ సమస్యలపై పోరాటాలు చేస్తే



తప్ప ప్రభుత్వాలు వాటంతట అవి పరిష్కరించే పరిస్థితుల్లో లేవని భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు మేడే స్ఫూర్తితో నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు బోడపట్ల సుదర్శన్, సీతయ్య, సైదులు, బీరప్ప, సత్యనారాయణ, శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి..

**కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి..**
**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్...**
**వైరా వ్యవసాయ మార్కెట్ లో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన సిపిఎం బృందం..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా పట్టణం, వైరా రూరల్ ప్రాంతంలో వచ్చిన భయంకరమైన గాలి దుమ్ము, అకాల వర్షంతో వరి ధాన్యం, మొక్కజొన్న, మిర్చి తడిసిపోయి రైతు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారంతో పాటు తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం వైరా వ్యవసాయ మార్కెట్లో తడిసిన వరి ధాన్యాన్ని సిపిఎం నేతలతో కలిసి వారు పరిశీలించారు. రైతులకు ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు లేక రైతులు ఆకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఉపయోగపడే సామాగ్రిని అందుబాటులో ఉంచాలని అధికారులకు కోరారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి అభ్యంతరం లేకుండా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు కొనుగోలు చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ లో తడిసిన ధాన్యం పరిశీలనలో ఆయనతోపాటు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకులు సంక్రాంతి పురుషోత్తమరావు, కామినేని రవి, షేక్ నాగుల్ పాషా, గుమ్మా నరసింహారావు, నారికొండ అమరేందర్, విప్పలమడక మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య, మేడా శరాబంది, అమరనేని కృష్ణ, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ప్లీనరీ కి తరలి వెళ్లిన ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమ కారులు...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియుఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు, సోమవారం సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే ప్లీనరీ సమావేశానికి తెలంగాణ ఉద్యమ కారులు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తరలి వెళ్లారు . ఈ ప్లీనరీ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని ,25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని మరియు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్డా. కె.వి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు రవిచంద్ర చౌహాన్, నే లవెల్లి వెంకటేశ్వరావు , పెళ్ళూరి విజయ్ కుమార్,రెడ్డే బోయిన వరలక్ష్మి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు , రాచమల్ల ఉమా యాదవ్ రాష్ట్ర కార్య దర్శి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం, కామని అనంతలక్ష్మి, గద్దె వెంకట్రామయ్య, వెంకటప్పయ్య, గోపయ్య గౌడ్, యాకూబ్ ,అంకాలు, రాము,శివరాం నాయక్, స్వరూప, ధనలక్ష్మి, జయ, పద్మ, మేరీ, యాకలక్మీ వెంకటమ్మ, మంగమ్మ, పద్మ, లాలమ్మ, వెంకటలక్ష్మి, మల్లమ్మ, వీరమ్మ, అంకమ్మ, కిరణ్, పాల్గొన్నారు.

## జూన్ 1 కల్లా ఏన్కూర్ కాంప్లెక్స్ పాఠశాలలకు విద్యార్థులకు యూనిఫాం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)**

ఏన్కూర్ కాంప్లెక్స్ కు చెందిన అన్ని పాఠశాలల యూనిఫామ్ ను ఏన్కూర్ లో గల టైలర్ కు ఇవ్వడం జరిగిందని, వారు జూన్ ఒకటే తేదీ కల్లా అందరి యూనిఫామ్ కుట్టి ఇస్తామని తెలిపారని ఏనుకూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈరోజు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టైలరింగ్ సెంటర్ కు వెళ్లి వారితో మాట్లాడటం జరిగింది. కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థుల కొలతలు తీసుకోవడం జరిగిందని ,వాటిని స్కూల్ వారిగా కుడుతున్నారని కొన్ని దుస్తులు కుట్టగా వాటిని పరిశీలించగా చక్కగా కుట్టారని మిగతా వాటిని కూడా ఇలానే కుట్టి జూన్ ఒకటో తేదీ కల్లా అన్ని పాఠశాలకు అందేలా చూడాలని వారికి తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరావు, భీమ్ సింగ్, వర్జినియా, సులోచన, శ్రీరామ్ మూర్తి, రాంబాబు ,హత్తి రామ్, సాంబయ్యలు పాల్గొన్నారు.



# వక్ఫ్ బిల్లు అప్రజాస్వామికము.

**-ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిది.**
**-వక్ఫ్ బిల్లు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం...**
**పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,**
**రాష్ట్ర ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్, శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్**

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 21.**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లు అ ప్రజాస్వామికమని, ప్రజాస్వామానికి గొడ్డలి పెట్టి లాంటిదని, ఈ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్, శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ అన్నారు. వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని కోరతూ సోమవారం ముస్లిం సోదరులు జిల్లా కేంద్రంలోని స్థానిక తాహాశీల్దార్ కార్యాలయం నుండి పట్టణ ప్రధాన వీధిలో గుండ స్థానిక వివేకానంద సెంటర్ వరకు సాగిన ర్యాలీలో వారితోపాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేంద్రపభుత్వం యొక్క నిరంకుశ తత్వానికి ప్రతిక ఈ వక్ఫ్ చట్టాలను తేవడమే,వక్ఫ్ చట్టాలకు,కేంద్ర ప్రభుత్వ నిరంకుశతత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తో పాటు మనం పోరాడుదాం,బిజేపిని గద్దె దించుదాం,హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కులాల పేరుతో, మతాల పేరుతో,ప్రాంతాల పేరుతో విభజించి పాలించడమే బిజేపి పార్టీ సిద్ధాంతమన్నారు. ఈ దేశాన్ని విభజించి పాలిస్తున్న బిజేపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉంది అని,ఆనాది కాలం నుండి దేశ ప్రజలందరు కలసి,మెలసి జీవిస్తున్న ఈ దేశంలో ప్రాంతాల పేరుతో,మతాల పేరుతో విభజించి పాలించడం వారి నిరంకుశత్వనికి ప్రతిక అని,భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ద్వారా లభించిన ఓటు హక్కు ద్వారా అధికారంలోనకి వచ్చి రాజ్యంగం నే ఖుని చేస్తున్నారని,దేశ ప్రజలందరు మతాల పేరిట,సోదర భావం తో ఉండాలని,దేశ ప్రజలందరు ఒకటే అని చాటి చెప్పేందుకు రాహుల్ గాంధీ దేశ్ బచావ్,మోదీ హటవ్ పేరుతో దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేసారు అని,బిజేపి ప్రభుత్వ నిరంకుశత్వానికి వెతిరేకంగా పోరాటం చేస్తున్నారు అని,దేశ ప్రజల ఐక్యత



కోసం అఖిల పక్ష పార్టీల అధ్వర్యంలో వక్ఫ్ బోర్డు చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటం చెద్దామని పిలుపునిచ్చారు. సమస్త ముస్లిం ప్రజలందరూ ఐక్యమత్యంతో ఈ పోరాటంలో ముందుకు నడవండి మీ వెంట నేనుంటానని మరియు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ ర్యాలీలో కార్యక్రమంలో కుల సంఘాలు, వివిధ పార్టీ నాయకులు, అఖిలపక్షం నాయకులు, జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది ముస్లింలు పాల్గొన్నారు.



# జూన్ 2 నాటికి భూభారతి పైలట్ మండలాల్లో భూ సమస్యల పరిష్కారం..

వచ్చేనెల నుంచి గ్రామపరిపాలనా అధికారులు..
రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్,)

హైదరాబాద్ / నల్గొండ/ రంగారెడ్డి:- భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా చందంపేట మండలం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. వచ్చే నెల 1 నుంచి గ్రామపరినపాలనాధికారుల నియామక చర్యలు ప్రారంభమవుతాయని మంత్రి గారు తెలిపారు.

జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి- లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

సమాశంలో క శాసనసభ్యులు బాలునాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు ప్రసంగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఖమ్మం- దేవరపల్లి హైవే నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన...ఖమ్మ ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)

ఖమ్మం: దేవరపల్లి నేషనల్ హైవే నిర్మాణ పనుల పురోగతిని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం పరిశీలించారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ బ్రిడ్జి వద్ద నుంచి కోదాడ మార్గంలో, ధంసలాపురం వరకు ఎన్ హెచ్ ఏఐ పీడీ దివ్యతో కలిసి స్వయంగా పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి మేరకు.. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రిని కలిసి ధంసలాపురం వద్ద సర్వీస్ రోడ్ మంజూరు చేయించగలిగామని అన్నారు. వీలైనంత త్వరగా దేవరపల్లి హైవే నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత అగ్రహారం రైల్వే బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికులు పలు సమస్యలను వివరించగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికికృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో.మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, బ్రహ్మా రెడ్డి, తమ్మినేని నవీన్, రాధాకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ భద్రకాళి, అంబేద్కర్, నార్ల శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్, ఆయా ప్రాంతాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## పంచాయతీరాజ్, ఆర్అండ్బీ నేషనల్ హైవేఅధికారులతో సమావేశమై పనులు వేగవంతం చేయాలని ఆదేశించిన ఎంపీ





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి గారు ఖమ్మం జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖ రహదారులు భవనాలు (%=ఒదీ%) మరియు నేషనల్ హైవే అథారిటీ అధికారులతో ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన (%బ్రావీ+హ్) (వీ+చీ=జు+హా%) స్కీముల ద్వారా మంజూరు కాబడిన రోడ్లు వంతెనలు తదితర పనులను జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్ రెడ్డి తో క్షుణ్ణంగా సమీక్ష చేసి పనుల పురోగతిని సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మంజూరైన రోడ్లు తదితర పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే ఎన్ హెచ్ ఏఐ మరియు సిఆర్ ఎఫ్ పనుల ద్వారా మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి సంబంధిత అధికారులతోను అదేవిధంగా ఖమ్మం జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిని సమీక్షించి అవసరమైన చోట సర్వీస్ రోడ్ల నిర్మాణానికి తగు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తా..

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
ఎంపీ లాడ్స్ నిధులతో మంజూరు చేసిన 8 ఫ్రీజర్లు అందజేత ...
రోగుల సౌకర్యార్థం రెండు బోర్లు వేయించేందుకు హామీ ..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ అభివృద్ధికి, రోగుల సౌకర్యార్థం మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మార్చురీకి ఎంపీ లాడ్స్ నిధులు రూ.8 లక్షలతో కేటాయించిన 8 ఫ్రీజర్లను అందజేశారు. తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్ ను పరిశీలించారు.వైద్యాధికారుల విజ్ఞప్తి మేరకు స్పందించి.. రెండు బోర్లు వేయిస్తామని అభయమిచ్చారు.

అనంతరం హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. వైద్య సిబ్బంది, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా.. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఫ్రీజర్ల కొరత ఉన్నట్లు తెలిసిందని.. మంత్రిగారి సూచన మేరకు ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఏర్పాటు చేయించానని తెలిపారు. ఆస్పత్రి పాత భవనం స్లాబ్ పెచ్చులు ఊడుతున్నాయని మరమ్మతులకు నిధుల కేటాయింపు కోసం కృషి చేస్తానని అన్నారు. తాను, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కలిసి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిని హాస్పిటల్ తనిఖీకి తీసుకొస్తామని అన్నారు. ఖమ్మం ఆస్పత్రికి ఎంతో పేరు ఉందని.. గతంలో మహబూబాబాద్, తదితర దూర ప్రాంతాల నుంచి కూడా రోగులు వచ్చే వారని తెలిపారు. వైద్య చికిత్స పై ఫిర్యాదులు అందుతున్నాయని, ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.

లిఈ కార్యక్రమంలో..:లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ డాక్టర్ బాబు రత్నాకర్ డాక్టర్ బి కిరణ్ ఉద్యోగ సంఘ నాయకులు నందగిరి శ్రీను, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు మిక్కిలినేని నరేందర్, ముస్తఫా, లింగాల రవికుమార్, మియా భాయ్, కాంపాటి వెంకన్న, మాజీద్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం ఎస్సైకి ఘన సన్మానం

జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఏప్రిల్ 21 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్




సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులతో రామగుండం ఎస్సై జి సంధ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక దళ్ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ సేవా సంస్థ ను ఏర్పాటు చేశామని, తద్వారా నిరుపేదలకు విద్యా, వైద్యం ఉపాధి మొదలైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా విపత్కర సమయంలో తమ సేవలు అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళలను చైతన్యం చేసే దిశగా , చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామగుండం పరిధిలోని యువత మద్యం, మత్తు పానీయాలకు అలవాటు పడి పెడదోవ పడుతున్నారని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో యువతకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోరే మీలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల విషయంలో పోలీసు వారితో సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యుడు గూడూరి లవర్ కుమార్, రామగుండం ప్రెస్ క్లబ్ నిర్వాకులు పర్కాల లక్ష్మీనారాయణ, డాక్టర్ నంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)



భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భూగర్భ జలాల పరిరక్షణ పై భూగర్భ జలాల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గృహాలు, పరిశ్రమలు మరియు వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ వస్తుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మరియు పట్టణాలలో నీరు ఎక్కడ నిలబడుతుందో, ఇంకుడు గుంతలు ఎక్కడ నిర్మించాలి అనేది గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో లోని ప్రతి గృహంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలు పరిధిలో ఇంకుడు గుంతలు త్రవ్వినవారికి ఉచితంగా సిమెంట్ రింగ్ లు మరియు కవర్ షీట్ ను అందిస్తామని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో చేపట్టిన వారికి అధికారులు సన్మానం చేయాలని సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన రీతిలో చేపట్టాలని నీరు ఇంకుడు గుంతలోకి వెళ్ళు విధంగా నిర్మాణాలు ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వసతి గృహాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ఈ వేసవిలో చెరువుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉంటాయని వాటిలో పూడిక తీయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల్లోని పూడిక తీసిన మట్టిని రైతుల వ్యవసాయ పొలం కి ఉపయోగపడు చర్యలు చేపట్టాలని, ఆ వివరాలను రిజిస్టర్లు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని దమ్మపేట, జూలూరుపాడు, చంద్రుగొండ, సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లో 16 గ్రామాలలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు ఫామ్ పాండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వారంలో ఒకరోజు ఇంకుడు గుంతల తవ్వకానికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు ద్వారా నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్ ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగిన ప్రదేశాలు గుర్తించాలన్నారు. నీటి వృధా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఒకటే మార్గమని ఇంకుడు గుంతలు త్రవ్వటం విస్తృతంగా చెట్లు నాటడం ద్వారానే భూగర్భ జలాలను పెంపొందించవచ్చునని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రజలు అందరూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలను జల్ సంచెయ్ జన్ భాగి దారి లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో భూగర్భ జల శాఖ ఏడి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ శాఖ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, అడిషనల్ డిఆర్డిఏ రవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రామసహాయంరఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

### 35 మందికి రూ.11.23 లక్షల మేరకు లబ్ధి ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్ళలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో 35 మందికి రూ.11.23 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు చెందిన ప్రజలకు లబ్ధి చేకూరింది. సందర్భంగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ అనేది పేదలకు వరం లాంటిదని తెలిపారు. అందుకే.. వారికి సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం చెక్కులు మంజూరు చేస్తోందని, అవవకాశాన్ని అర్హులైన పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లిఈ కార్యక్రమంలో..:లి మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పేరు హరినాధ బాబు, తిరుమలాయపాలెం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, అనంత రెడ్డి, ముస్తఫా, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, మంకేన వాసు, లింగాల రవి, కాంపాటి వెంకన్న, పాపా నాయక్, కానుగుల రాధాకృష్ణ, దేగల ఉపేందర్, బాణోత్ హరినాథ్, ఊటుకూరి రంజిత్, గడ్డం శ్రీకళా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్' వ్యూహంలో చంద్ర బాబు ఇరుక్కున్నారా !

### ముస్లిం సమాజం టి.డి.పి.కు దూరం అయినట్లేనా.!
### రాజకీయ ధురందురుడి రాజకీయ వ్యూహం ఏంటో ?

**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి. ఏప్రిల్ 21.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ )**

టీడీపీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో భాగంగా ఉన్న కారణంగా వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇవ్వడం వల్ల బీజేపీతో సంబంధాలు బలపడినప్పటికీ, స్థానికంగా ముస్లిం సమాజం దూరమవ్వడంతో టీ.డీ.పీ.కి రాజకీయంగా నష్టం జరగవచ్చు. చంద్రబాబు నాయుడు వక్ఫ్ ఆస్తులను రక్షిస్తామని, ముస్లిం సమాజానికి మద్దతుగా ఉంటామని ప్రకటించినా ముస్లిం సమాజం నమ్మేందుకు సిద్దంగా లేధు,సరి కదా ముస్లిం సమాజం తెలుగుదేశం పై నమ్మక ద్రోహం చేశారనే నిర్ణయానికి వచ్చేసినట్లు, అక్కడ జరుగుతున్న ర్యాలీలు,నిరసనల తో అర్థం అవుతుంది. భవిష్యత్తు లో ముస్లిం సమాజం టీ.డీ.పీ.ని తమ హితవు కోరే పార్టీగా భావించక పోవచ్చు.దాని ఫలితం రాబోయే ఎన్నికల్లో స్పష్టంగా కనబడే అవకాశం ఉంది. వక్ఫ్ బిల్లుకు మద్దతివ్వడం చంద్ర బాబు నాయకుడు చేసిన అతి పెద్ద తప్పుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.రాజకీయ ధురందురుడు బాబు ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకున్నారనేధి మిలియన్ డాలర్ ల ప్రశ్న, ముస్లింల స్పందన తో


వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు భారీ నిరసన ర్యాలీ


అనంతపురంలో వక్ఫ్ బిల్లుకు నిరసనగా ముస్లింల భారీ ర్యాలీ

తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బాబరి మస్జిద్ ఘటన తర్వాత కాంగ్రెస్ ముస్లింల నమ్మకాన్ని కోల్పోవడం, ఆ పోయిన నమ్మకాన్ని తిరిగి పొందేందుకు ఇప్పటికీ కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తూనే ఉంధి. ముస్లిం ఓటు బ్యాంకు ను కోల్పోయిన కాంగ్రెస్ ఎలాంటి స్తితి లో ఉందో అందరికీ తెలిసిన విషయమే. ఇలాంటి స్థితి టి.డి.పి. కు కూడ రావచ్చనే రాజకీయ విశ్లేషకులు బలంగా నమ్ముతున్నారు. కేంద్రం రచించిన వ్యూహం లో బాబు ఇరుక్కున్నారని చెప్పుకోవడానికి కూడ లేధు. నాయుడు లాంటి తల పండిన రాజకీయ వేత్త ఒకరి వ్యూహం లో చిక్కుకుంటారా అంటే నమ్మే విషయం కాధు. వైఎస్సార్‌సీపీ తో పాటు కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే చంద్రబాబును ముస్లిం వ్యతిరేకి గా చిత్రీకరిస్తున్నారు. ఈ విమర్శలు భవిష్యత్తులో మరింత తీవ్రమవ్వు, టీడీపీ ఇమేజ్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని ఇరు పార్టీ లు సరిగ్గా ఉపయోగించుకుంటే ముస్లింలను ఓటు బ్యాంకు గా మార్చు కోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం ఓటర్లు కీలకమైన పాత్ర పోషిస్తారు, ముఖ్యంగా గుంటూరు, విజయవాడ, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ముస్లిం సమాజం గణనీయమైన ఓటు బ్యాంకును కలిగి ఉంది, దీంతో పాటు సెక్యులర్ వాధులు కూడ కేంద్ర వైఖరిని నిలదీస్తున్నారు.సుప్రీం కోర్టు చేసిన కీలక వ్యాఖ్యలు సైతం విద్యావంతులను ఆలోచన లో పడవేసింది. విద్యా ఉద్యోగ అవకాశాలు సృషించడం మాని మతం పేరిట రాజకీయం చేస్తూ కేవలం ఒకే సమాజాన్ని టార్గెట్ చేయడం జనాలకు రుచించడం లేధు.ఇదే స్తితి బీహార్ లో కూడ ఎదురవ్వ బోతుంది.

నితీశ్ కుమార్ ఎలాంటి జిమ్ముక్కులు చేస్తారో ఎలా కోల్పోయిన ఓట్లను మళ్ళీ తన ఖాతా లోకి వేయించుకుంటారో రాబోయో ఎన్నికల్లో తెలుస్తుంది. మొత్తానికి తనయుడి రాజకీయ భవిష్యత్తును చంద్రబాబు నాయుడు ఫణంగా పెట్టారని చెప్పవచ్చు. ఓ పెద్ద సామాజిక వర్గ ఓట్లు చీలిపోవడం చిన్న విషయం కాధు.మరి వాటిని పొందేందుకు చంద్ర బాబు ఎలాంటి పావులు కధుపుతారో వేచి చూడాల్సిందే.

## ఈనెల 23 నుంచి రాజీవ్ యువ వికాస పథకానికి అర్హుల ఎంపిక

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాజీవ్ యువ వికాసం పథకానికి సంబందించి అర్హులను ఎంపిక చేయడానికి ధరఖాస్తుదారులకు బుధవారం నుండి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయా బ్యాంకు శాఖల అధికారులు నిర్వహించే ఇంటర్వ్యూలకు ధరఖాస్తు దారులు తాము ధరఖాస్తులో సూచించిన బ్యాంకుల వారీగా ఈ దిగువ చూపబడిన షెడ్యూలు ప్రకారం హాజరు కావాలని కోరారు.

ఏప్రిల్ 23 ఉ.10.00 గం :స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఎన్ టి పి సి శాఖ, రామగుండం శాఖ ,

ఏప్రిల్ 24 ఉ.10.00 గం :
స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ , ఫెర్టిలైజర్ సిటీ (మునిసిపల్ ఆఫీస్ కాంప్లెక్స్) శాఖ , జల్లారం శాఖ.

ఏప్రిల్ 25, ఉ.10.00 గం :
స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ . ఎస్ సి సి ఎల్ శాఖ , విట్ఠల్ నగర్ శాఖ , లక్ష్మీ నగర్ శాఖ

ఏప్రిల్ 28 ఉ. 10.00 గం :
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ , గోదావరిఖని శాఖ,మేడిపల్లి లింగాపురం శాఖ, 8 ఇంక్ లైన్ కాలనీ శాఖ,

ఏప్రిల్ 29 ఉ. 10.00 గం :
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ,మార్కండేయ కాలనీ శాఖ, రమేష్ నగర్ శాఖ.

ఏప్రిల్ 30 ఉ. 10.00 గం
తెలంగాణ గ్రామీణ బ్యాంక్ , గోదావరిఖని శాఖ, మేడిపల్లి చౌరస్తా శాఖ
బ్యాంక్ ఆఫ్ ఇండియా జ్యోతి నగర్ శాఖ
హెచ్ డి ఎఫ్ సి , రామగుండం శాఖ
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ , గోదావరిఖని శాఖ
మిగిలిన అన్ని ఇతర బ్యాంకు శాఖలు.

కావున రాజీవ్ యువ వికాసం పథకానికి ధరఖాస్తు చేసుకున్న వారు ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు ఆధార్ , పాన్ కార్డ్ , బ్యాంక్ పాస్ బుక్ , కుల ధృవీకరణ పత్రం , రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం మొదలైనవి వెంట తీసుకొనివచ్చి ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

## తల్లాడ క్షయ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో ప్రతి గ్రామాలలో
### క్షయ నిర్ధారణ క్యాంపులు..




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21/ తల్లాడ (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు తల్లాడ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో గల తల్లాడ, కల్లూరు ,ఏన్కూరు,మండలాల్లోని ప్రతి గ్రామపంచాయతీని క్షయ రహిత పంచాయతీలుగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ట్రీట్మెంట్ చికిత్స సూపర్వైజర్ వై సురేష్ తెలియజేశారు. తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో కొడవటి మిట్ట గ్రామ పంచాయతీలో క్షయవ్యాధిపై అవగాహన నిర్వహించి, క్షయ వ్యాధి లక్షణాలున్న 22మంది నుంచి కళ్ళే నమూనాలు సేకరించి ఖమ్మం సి బి నాట్ పరీక్ష కేంద్రానికి పంపిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పినపాక ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్ విజయ్ చందర్ మాట్లాడుతూ కొడవటి మిట్ట గ్రామపంచాయతీ క్షయ రహిత గ్రామపంచాయతీ గా మార్చడానికి కృషి చేస్తున్నామని క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాల పైబడి దగ్గు కల్లేరావడం, జ్వరం రావడం ,ఆకలి లేకపోవడం ,బరువు తగ్గడం, ఈ లక్ష్యాలు కనిపించినట్లయితే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు క్షయ వ్యాధికి సంబంధించిన పరీక్షలు మందులు ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి లాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్ ఏఎన్ఎం అరుణిమ, అన్నపూర్ణ ఆశ కార్యకర్త కృష్ణవేణి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు
### - వారిపై శాఖ పరిమిన చర్యలు తీసుకుంటాం

**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 21.**

విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా తెలిపినట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ తెలిపారు. జిల్లాలోని వివిధ ఆశ్రమ పాఠశాల వార్డెన్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్ లు విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న అరసత్వాన్ని నిరసిస్తూ వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎటునాగారం ఐటీడీఏ పిఓ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రను కలసి వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ వద్ద గల బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమ్మాయిని కానిస్టేబుల్ పేరును వాడుకొని అమ్మాయిని హాస్టల్ నుండి బయటకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ అనిత ను సస్పెండ్ చేయాలని, అదేవిధంగా గత మూడు రోజుల క్రితం మరిపెడ మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి కార్తీక్ హాస్టల్లో పురుగుల అన్నం పెడుతున్నందున ఆ పురుగుల అన్నం తినక బయట నుండి తెచ్చుకున్న అన్నాన్ని తినడంతో పాఠశాల ప్రిన్సిపల్ ఆ విద్యార్థి పై దాడి చేశారు. ఆ భయంతో ఆ విద్యార్థి పురుగుల మందు తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు, ఈ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతు, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. గతంలో కూడా మహబూబాబాద్ బాలికల వసతి గృహంలో గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్లో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఈ విషయాన్ని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ పిఓ ఏటూరునాగారం మరియు పిఓ భద్రాచలం దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్ని కూడా పి ఓ కి మరొక్కసారి గుర్తు చేశారు. గతంలో కూడా అదే వసతి గృహంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఒక కానిస్టేబుల్ అన్ని తానై వార్డెన్గా వ్యవహరించి వసతి గృహానికి కోడిగుడ్లు, చికెన్, మటన్, స్నాక్స్ వంటి వస్తువులను తానే స్వయంగా హాస్టల్ కు అందించేవాడు. ఇకనైనా పి ఓ స్పందించి సదరు వార్డెన్ అనిత పై, మరిపెడ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లను



సస్పెండ్ చేయాలని కోరారు. అదేవిధంగా మహబూబా బాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో, వసతి గృహాలలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ విషయంలో పిఓ స్పందించి వెంటనే విచారణ చేపట్టి బాధ్యులైన సదరు ఉద్యోగస్తులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య బాలాజీ నాయక్ ఉన్నారు.

## గుర్తుకొస్తున్నాయి..' 25 ఏళ్ల తర్వాత
# ఒక్కచోటికి పూర్వ విద్యార్థులు..

**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 21 అక్షరం న్యూస్**

1999 - 2000 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని.. చిన్నానాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల అనంతరం ఆదివారం కలుసుకొని ఆత్మీయత పంచుకున్నారు. గుర్తుకొస్తున్నాయి.. 25 ఏళ్ల తర్వాత ఒక్కచోటికి పూర్వ విద్యార్థులు.. భావోద్వేగ దృశ్యాలుమనం పాతిక సంవత్సరాల తరువాత ఎలా ఉంటాము, ముసలి తనం వస్తే మన ముఖం ఎలా ఉంటుంది. చిన్నపుడు నాతో కబడ్డీ ఆడుకున్న రమేష్, నగేష్, ఇపుడు ఎలా ఉండి ఉంటారు. అప్పట్లో నేను రోజూ ఆటపట్టించిన , నాతోటి విద్యార్థి ఇంకా అలాగే ఉందా ..ఇలా ప్రతి ఒక్కరూ ఆలోచిస్తుంటారు. ఎందుకంటే ఇవన్నీ బాల్య జ్ఞాపకాలు. ఇప్పుడు కొన్ని ఏఐ యాప్‌లు వచ్చాయి. వాటిలో మన ఫోటో అప్‌లోడ్ చేస్తే భవిష్యత్‌లో మనం ఎలా ఉంటామో చెప్పేస్తాయి. ఇలాంటి యాప్స్ ఎన్ని వచ్చినా.. అప్పటి స్నేహితులు అందర్నీ కలిసి వారితో ముచ్చటిస్తూ.. అలనాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటుంటే.. ఆ అనుభూతి వర్ణణాతీతం. అందుకే ఇప్పుడు రీ యూనియన్ పేరుతో బాల్య మిత్రులు, ఒకే చోట చదువుకున్న వ్యక్తులు కలిసి గెట్ టూ గెదర్‌లలు ఏర్పాటు చేసుకుంటున్నారు. తాజాగా అలాగే 10వ తరగతి వరకూ కలిసి చదువుకున్న విద్యార్థులు అందరూ పాతికేళ్ల తరువాత కలుసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఆనాటి మధురస్మృతులు గుర్తుచేసుకున్నారు. తమ భవిష్యత్తును తీర్చిదిద్దిన గురువులను సత్కరించారు. అమరేశ్వర పాఠశాలలో 1999 - 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తాము ఆ పాఠశాలలో చదివి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒక్కచోట చేరి రాగానే ఒక్కసారిగా తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు 25 సంవత్సరాల వెనక్కి వెళ్ళిపోయారు. పాత స్నేహితులు అందరూ ఒక్క సారిగా కలవడంతో తమ ఆనందాలకు



అవధులు లేకుండా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఆత్మీయ సత్కారం చేసారు. అంతేకాకుండా పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. తెలంగాణ రుచులతో అందరూ భోజనాలు ముగించుకుని, సాయంకాలం వరకు ఉల్లాసంగా గడిపిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బరువెక్కిన హృదయాలతో తమ గమ్యస్థానాలకు బయలుదేరారు. కార్యక్రమంలో పాత స్నేహితులు సోమ కుమార్, విజయ్, పిట్టల శ్రీనివాస్, ఎండి రఫీ, ఉప్పు తిరుపతి, హరీష్, అర్జున్, ప్రకాష్, రమేష్, రవి,



## పలు గ్రామాలను మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పాక్స్ ద్వారా కొమిరె, బీమరపల్లి, శానగొండ, బయమ్మపల్లి, గూడెం, మరియు గుంపుల గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణా రావు ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి పాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ లు బొంగొని శ్రీనివాస్ కట్కూరి కవితసమ్మిరెడ్డి,రెడ్డి రజనీకాంత్, పడాల రాజుఅంకం రమేష్, తిప్పరపు సంపత్, రంగు శంకర్, అశోక్ ఆలేటి సంపత్ రెడ్డి,చిట్ల రాము,ప్రభాకర్, కుమార్,సంద్ర మహేందర్, వినయ్,రంగు మల్లేష్ మరియు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు..

లిభూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక ద
భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం - 2025,లి
లిఅప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం
ప్రకారం పక్కాగా న్యాయం
లిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

# భూభరతి- చట్టం 25పై అవగాహన సదస్సు





**మహబూబాబాద్ జిల్లా / గంగారం/ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)**
గంగారం మండల కేంద్రంలోని భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ - 2025, చట్టంన్నారు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 25 అవగాహన సదస్సు సోమవారం కొత్త గూడ, గంగారం మండలల కేంద్రం రైతువేదిక లలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్లు రమాదేవి,సత్యనారాణ, ఎంపిడిఓలు రవీంద్రప్రసాద్ బి.అప్పారావు ఏఈఓ రాంబాబు తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు, ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు జారీ చేయడం జరిగిందని రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుందని అన్నారు పూర్తిగా న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం సూచించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి కలెక్టర్ స్థాయి లలో ఇప్పుడు వర్తిస్తుందని రైతులు ఎలాంటి భూ సమస్యలకైనా అప్పీల్ ద్వారా హక్కును పొంది స్వేచ్ఛ రైతులకు ప్రజలకు ఉంటుందని అన్నారు,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె వీరబ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ ద్వారా సామాన్య రైతులకు రెవెన్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని, ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని, కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేకపోయేసరికి భూ సమస్యలను అలానే వదిలివేసారని, గుర్తుకు చేశారు, ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని (జీపిఓ) గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టంన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వివిధ శాఖ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ టీ పీసీ మిలినియం హాల్ లో ఎన్ టీ పీసీ,ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత గ్రామాల సంబంధిత అధికారులతో సమావేశం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి మిలీనియం హాల్లో సోమవారం ఎన్ టి పి సి, రామగుండం ఫర్టిలైజర్స్ కంపెనీల అధికారులతో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలోలిఎన్ టి పి సి ఏ జీఎం సికధర్ ఆర్ ఎఫ్ సి ఎల్ హెచ్ ఆర్ సోమనాథ్, ఆర్డీఓ గంగయ్య రావగుండం ఇన్చార్జ్ ఎంఆర్ఓ ఈశ్వర్ ఆర్ ఎఫ్ సి ఎల్ మరియు ఎన్టిపిసి సంబంధిత అధికారులు హాజరయ్యారు.ఈ సమావేశంలో గౌరవ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో దేశంలో ఈ ప్రాంతంలో లేనంత గా 73,000 ఎకరాల ప్రజల భూమిని శ్రామిక అవసరాలకు ప్రభుత్వం రంగ సంస్థల ఏర్పాటుకు సేకరించారని వేల కుటుంబాలు ఉపాధి ఉద్యమ భూముల ఆదరం కోల్పోయారు అని అన్నారుఎన్టిపిసిలో భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలి ఎన్ టి పి సి ప్లాంట్ లో పనిచేసే ప్రతి కార్మికుని కుటుంబానికి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఎన్టిపిసి ద్వారా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలి అందులో సిటీ స్కానింగ్ నుండి మొదలు పెడితే ఎమ్మారై స్కానింగ్ కూడా ప్రతి వైద్యం జరిగే విధంగా చూడాలిభూ నిర్వాసితులు కాలుష్యం బారిన పడి ఉపాధి కోల్పోయిన ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యాలు నిరుద్యోగత యువతకు ఉపాధి అన్నగారు కల్పించాల్సిన ఎన్ టి పి సి అధికారుల పైన ఉంది. కాలుష్యం సవరణకు చెట్ల పెంపడం లక్షలలో చేపట్టామని చెప్తూ ఉంటారు కానీ ఎన్ని లక్షల చెట్లు పెట్టి ఉండే ఈ ప్రాంత అందమైన ప్రాంతంగా ఉండేది అన్నారు.కాలుష్యం నివారణకు చెట్ల పెంచాలి అన్నారు కుందన పెల్లి గ్రామం మధ్య కాలుష్యం నుండి కాపాడడానికి చెట్టను పెంచాలి అనేసి అధికారులను ఆదేశించారు.ఈ ప్రాంతంలోని ప్రభుత్వం పాఠశాలకు దత్తత తీసుకొని క్లాస్ రూమ్ల నిర్మాణ మరియు సౌకర్యాలు కల్పన వెంబడి చేయించాలని కోరారు.కాంట్రాక్ట్ కార్మికులకు స్కిల్ నుండి సెమిస్కిల్ మరియు సెమిస్కిల్ నుండి స్కిల్ అప్డేట్ చేయాలి కాంట్రాక్ట్ కార్మికులకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందించాలి.ఎన్టిపిసి చుట్టుపక్కల ఉన్న ప్రవహిత ప్రాంతాలలో రోడ్లు డ్రైనేజ్ సోలార్ లైట్లు మరియు మెయిన్ రోడ్డు రెండు వైపులా సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలి.ఎన్ టి పి సి పొల్యూషన్ వల్ల రామగుండం నియోజవర్గంలో ప్రజల ప్రాణాలు పోతున్నాయి పొల్యూషను ఆపే ప్రయత్నం పూర్తిస్థాయిలో ఎన్టిపిసి అధికారులు చేయాలి,ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత ప్రాంతాల సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి ప్రవాహిత ప్రాంత నాయకులు ప్రజల సమస్యలు విని ఆర్ఎస్ఎల్ అధికారులు తో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వీర్లపల్లి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలి వారికి తరలిస్తూ స్థలం మరియు ఇల్లు కట్టించే బాధ్యత ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు తీసుకోవాలి.ఎలకలపల్లి గేట్లు తొలగించి ప్రజలకు రవాణా ఇబ్బంది లేకుండా చూడాలి.ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రవాహిత ప్రాంత ప్రజల కోసం హాస్పిటల్ సౌకర్యం కల్పించాలి.కాలుష్యం బారిన పడుతున్న పశువుల కోసం వెంటనే హాస్పిటల్ నిర్మించాలని కోరారు.ఓపెన్ జిమ్ నిర్మాణం కొరకు విజ్ఞప్తి చేశారు శాంతినగర్ 38వ డివిజన్ ఎన్టిపిసి ఆష్పం నుండి వచ్చే కాలువ నిర్మాణ పనులు చేపట్టాలి గేట్ నుండి గుంటూరుపల్లి వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలి అని ఆర్ఎస్ఎల్ అధికారులకు గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు.ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యం ప్రవహిత ప్రాంతాల్లో రోడ్స్ మరియు డ్రైనేజ్ విధి దీపాలు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ సమావేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్ అసిఫ్ బిరాజిరెడ్డి పులి సత్తయ్య గౌడ్ రాజకుమార్ గట్ల రమేష్ కత్తెర మూల రాయలింగు నాయకులు ప్రజలు అదేవిధంగా ఎన్ టి పి సి ప్రాంత నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం ఎస్సైకి ఘన సన్మానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఏప్రిల్ 21 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులతో రామగుండం ఎస్సై జి సంధ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక దళ్ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ సేవా సంస్థ ను ఏర్పాటు చేశామని, తద్వారా నిరుపేదలకు విద్యా, వైద్యం ఉపాధి మొదలైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా విపత్కర సమయంలో తమ సేవలు అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళలను చైతన్యం చేసే దిశగా , చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామగుండం పరిధిలోని యువత మద్యం, మత్తు పానీయాలకు అలవాటు పడి పెడదోవ పడుతున్నారని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో యువతకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోరే మీలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల విషయంలో పోలీసు వారితో సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యుడు గూడూరి లవర్ కుమార్, రామగుండం ప్రెస్ క్లబ్ నిర్వాకులు పర్కాల లక్ష్మీనారాయణ, డాక్టర్ నంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కంతమహేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవాలు...





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)**
శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి స్వగ్రామమైన కొండ వనమాల లో వారి కుల దైవం కంట మహేశ్వర స్వామి సురమాంబాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమైనట్లు వత్సవాయి రవి తెలిపారు. అందులో భాగంగా సోమవారం గౌడ కులస్తులందరూ మాలధారణ ధరించటంతో పాటుగా విగ్రహాలు ఊరేగింపు, గౌడ పురాణం, కార్యక్రమాలు ప్రారంభమైనట్లు తెలిపారు. మంగళవారం ఉదయం ఇంటింటా జలబిందెలు తీయటం,గుడి వద్ద గణపతి పూజ, పుణ్యా వచనం, మండపారాధన, నవగ్రహ పూజ, వాస్తు పూజ, గండ దీపం,గణపతి హెూమం కంతమహేశ్వర స్వామి సురమాంబ దేవి హెూమం కుంకుమ పూజ దీపోత్సవం జరుగునని తెలియజేశారు. బుధవారం ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగునుంది. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం గ్రామదేవతల పూజ,బోనాలు తీయడం, స్వామి కథ, స్వామి వారి కళ్యాణం జరగనుందని ఆయన తెలియజేశారు. స్వామివారి కల్యాణంతో ప్రాణప్రతిష్టతంతూ ముగుస్తుందని ఆయన తెలిపారు.

## కాల్నేని వెంకటలక్ష్మి కి ఘన నివాళులు అర్పించిన... టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి :మండల పరిధిలోని సదాశివునిపాలెం గ్రామానికి చెం దిన కాల్నేని వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆమె దశదిన కర్మ కార్యక్రమం వారి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల వైద్య, విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి...బహుజన మేధావి డాక్టర్ వివేక్.



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 21**
మెడికల్ కళాశాల వైద్య విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని బహుజన మేధావి డాక్టర్ వివేక్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలను %ఖాఖీ× , ాన్వూా,ాూా% బృందంతో, కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి కాలేజ్, హాస్టల్ భవనాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వైద్య కళాశాలను పూర్తిగా నిర్మించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని,ఇంతవరకు విద్యార్థులకు కావలసి కనీస సౌకర్యాలు లేవని, క్లాస్ లు వినడానికి తరగతి గదులు లేవని, సరైన లెక్చరర్స్, త్రాగడానికి మంచినీళ్లు,వసతి గృహాలు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలను బతికించాల్సిన వైద్య విద్యార్థులకు ఇటువంటి ఇబ్బందులు ఉండటం అంటే ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. వైద్య విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం సహించేది లేదని హెచ్చరించారు. దాంతోపాటు కాంట్రాక్టర్ల పెండింగ్లో బిల్లులు తక్షణమే విడుదల చేయాలని, ఆ బిల్లులు విడుదల చేయకపోవడంతో ఎక్కడి పని అక్కడ ఆగిపోయాయని తెలిపారు.ఇలా ఆగిపోవడం వల్ల వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశం ఉందని, దీని ద్వారా ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వైద్య విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వానికి నిరసన సెగలు తప్పవని హెచ్చరించారు.అదేవిధంగా అక్కడున్న కాంట్రాక్టర్లను పిలిపించి త్వరతగిన పనులను పూర్తి చేయాలని సూచించారు. వారి వెంట లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,విష్ణు నాయక్,%ఖాఖీ×% రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, సాయి కుమార్, సూర్య ప్రకాష్,%ూూ% జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్,%ఖాఖీ×% నాయకులు దీపక్,వినయ్,తరుణ్,అజయ్, తదితరులు ఉన్నారు.



## గ్రామపంచాయతీకి మార్చురీ ఫ్రీజర్ బాక్స్ అందజేసిన ... పగడాల కన్నయ్య దుర్గమ్మ కుటుంబ సభ్యులు.



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21/ తల్లాడ (అక్షరంన్యూస్)**
ఇటీవల మరణించిన పడాల దర్గమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఈ సందర్భంగా పగడాల కన్నయ్య దర్గమ్మ జ్ఞాపకార్థం వారి కుమార్తెలు అన్నారు గూడెం గ్రామపంచాయతీకి మార్చురీ ఫ్రీజర్ బాక్స్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ గారి సమక్షంలో గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లుకు అప్పగించారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ పగడాల కన్నయ్య దుర్గమ్మ జ్ఞాపకార్థం గ్రామానికి ఉపయోగపడే ఇలాంటి బాక్స్ ను అందించడం పట్ల కుటుంబ సభ్యులను అభినందించిన మట్టా దయానంద్ ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపాసుధాకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దీవెల కృష్ణయ్య తాళ్ల జోసఫ్ మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు రాయల రాము తుమ్మలపల్లి రమేష్ గోవింద్ శ్రీనివాసరావు ట్రాక్టర్ శీను కటికి కిరణ్ భూక్య అంజయ్య కోసూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులు ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21/తల్లాడ (అక్షరంన్యూస్)**
ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన తమ్మినేని రామారావు - శేషమ్మ దంపతుల కుమార్తె చిరంజీవి తమ్మినేని అనూష వివాహం శ్రీ రామగిరి వాస్తవ్యులు వరుడు చిరంజీవి కవతం వరుణ్ కుమార్ తో కన్యాదాత స్వగృహం కేసుపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహనరెడ్డి,ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్గిదేవర వెంకటలాల్, మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,పేరసాని నరసింహారావు,లక్ష్మణ్ తదితరులు ఉన్నారు..

# ప్రణాళిక బద్ధంగా యువ వికాసం లక్ష్యాల కేటాయింపు చేయాలి



... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి
లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటుకు చర్యలు
రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 21 అక్షరం న్యూస్**

రాజీవ్ యువ వికాసం క్రింద గ్రామాలకు లక్ష్యాల కేటాయింపు ప్రక్రియ ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి నిరుద్యోగ యువత యువకులు ఆత్మగౌరవంతో జీవించేలా ఈ పథకాన్ని రూపొందించామని అన్నారు. బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు యువకులకు అవసరమైన గైడెన్స్ అందించాలని కలెక్టర్ తెలిపారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండలాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, బ్యాంకర్లు రాజీవ్ వివో వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అనర్హుల దరఖాస్తులను తిరస్కరించిన తర్వాత ఆమోదయోగ్యమైన దరఖాస్తుల సంఖ్య ఆధారంగా ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ మైనారిటీ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యువ వికాసం యూనిట్ తుది లక్ష్యాల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. ఏప్రిల్ 23 లోపు బ్యాంకర్లు, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా దరఖాస్తులను పరిశీలించి సిబిల్ స్కోర్ , గతంలో ఎన్.పి.ఏ ఉందా వంటి ప్రమాణాలు పరిశీలించి అనర్హుల దరఖాస్తులు తొలగింపు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయల వరకు 100% సబ్సిడీ, లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ, 2 లక్షల వరకు 80% సబ్సిడీ, 4 లక్షల వరకు 70% సబ్సిడీ తో యూనిట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 14 వరకు వచ్చిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను మండలాల వారిగా, మున్సిపాలిటీలలో ప్రత్యేక బృందాలను బ్యాంకర్లతో కలిసి ఏర్పాటు చేసి స్క్రూటిని చేయాలని , అర్హుల జాబితాను కేటగిరీల వారీగా ఎంపిక చేసి జిల్లాకు పంపాలని అన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆమోదంతో తుది జాబితా రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 30 వరకు మండలం స్థాయిలో విచారణ పూర్తి చేసి లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం సంబంధించి అందించిన సర్టిఫికెట్లు సరిగా ఉన్నాయో లేవో తహసిల్దార్ పరిశీలించాలని, అభ్యర్థి దరఖాస్తు చేసుకున్న యూనిట్, లాభసాటిగా నడిపి ఎందుకు గల అవకాశాలు వంటి అంశాలను ఎంపిడిఓ పరిశీలించాలని అన్నారు.దరఖాస్తుల స్క్రూటిని తరువాత పథకానికి ఒక దరఖాస్తు ఎందుకు ఎంపిక చేస్తున్నాం, మరొకరి దరఖాస్తు ఎందుకు తిరస్కరిస్తున్నామో కారణాలు తెలియజేస్తూ జిల్లా కమిటీకి పంపాలని కలెక్టర్ తెలిపారు. ఒక గ్రామంలో ఒకే రకమైన యూనిట్లు స్థాపించకుండా జాగ్రత్తలు పాటించాలని, లాభదాయక యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఈడి ఎస్సీ కార్పొరేషన్, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసం ఆన్లైన్ చేసుకున్న పత్రాలు ఆఫీసులో సమర్పించాలి ఎంపీడీవో జి తిరుపతి



**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)**

గత కొద్దిరోజులుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం ఆన్లైన్ దరఖాస్తు పత్రాలను ఎంపీడీవో కార్యాలయం లో ఇవ్వగలరు అని ఎంపీడీవో జి తిరుపతి ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాసం ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తు ఫారాలతోటి ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం మరియు ఏదైనా రంగంలో ప్రావీణ్యం ఉన్న సర్టిఫికెట్లు మరియు ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటో సహా మండల పరిషత్ కార్యాలయంలో నేడు 12 గంటలకు అందజేయగలరని ఎంపీడీవో జి తిరుపతి తెలియజేశారు

## యు డి సి వెరిఫికేషన్ సభ్యులకు ఘనంగా సన్మానం



**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)**

ఓదెల మండల విద్య వనరుల కేంద్రం కార్యాలయం లో ప్రధానోపాధ్యాయుల విమరియు. డైట్ కాలేజీ కరీంనగర్ యు డి సి సభ్యులను ఎంఈఓ వై రమేష్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా యు డి సి వెరిఫికేషన్ పై సమీక్ష సమావేశం కార్యక్రమం నిర్వహించారుపలు విభాగాల్లో శిక్షణ ఉపాధ్యాయుల సమీక్షా సమావేశంశ మండల విద్యాధికారి వై రమేష్ ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు ఈ నేపథ్యంలో ఓదెల మండలంలో ఎంపిక కాబడిన 20 ప్రభుత్వ పాఠశాలల్లో. కరీంనగర్ డైట్ కాలేజీ. సభ్యులు శిక్షణ ఉపాధ్యాయులు కుమారి అఖిల మరియు కుమారి అమూల్య ల చే వెరిఫికేషన్ చేశారు దీనిలో భాగంగా యు డి సి లో నమోదు చేసిన సమాచారం క్రాస్ వెరిఫికేషన్ కోసం 20 పాఠశాలలను తేది 16.04.2025 నుండి తేది 21.04.2025 వరకు ప్రత్యక్షంగా పాఠశాల భవనాలు, తరగతి గదులు, మూత్రశాలలు, త్రాగునీరు, ల్యాబ్ ఫర్నిచర్ క్రీడా స్థలం, విద్యార్థుల యూనిఫాం, పాఠ్యపుస్తకాలు , మధ్యాహ్న భోజనశాల. గార్డెన్ విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల వివరాలను సేకరించారు ఈ నేపథ్యంలోఈ వివరాలను సేకరించడం లో డైట్ కాలేజ్ శిక్షణ ఉపాధ్యాయులను, మరియు సిఆర్పి లను మండల విద్యాధికారి సమన్వయ పరిచారు. ఈ రోజు కార్యక్రమం ముగింపు సమావేశంలోఎం ఆర్ సి కార్యాలయ సిబ్బంది మరియు డైట్ కాలేజీ కరీంనగర్ శిక్షణ ఉపాధ్యాయుల యొక్క సేవలను కొనియాడుతూ సభ్యులను ఘనంగా శాలువులతో సన్మానించారు ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, ఎం లక్ష్మీనాయణ కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ కె జ్యోతి మహేందర్ రెడ్డి యుపిఎస్ హరిపురం .రమేష్ పిఎస్ ఎం కె నగర్ నాగరాజు సిపిఎస్ ఓదెల అశోక్ పిఎస్ కొలనూరు మరియు ఎంఆర్పి కార్యాలయ సిబ్బంది డి వెంకటేష్ ఎల్ కుమార్ టి ఓంకార్ టి రాజేందర్ బి రజిత ఏ తిరుపతి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

## దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, ఏప్రిల్ 21,అక్షరం న్యూస్:**

రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. సోమవారం వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి కొత్త ఆరో ఆరు చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు భూభారతి కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, గిరిజన ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా ద్వారా లబ్ది పొందుతారని ఆ దిశగా పని చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు సమస్యలను తెలుసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి నూతన చట్టం భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వసతి గృహంలో చేపట్టిన మరమ్మతుల పనులను కలెక్టర్ పరిశీలించారు. సామాగ్రి నిల్వ గదిలో ఉన్న బియ్యాన్ని పరిశీలించి నాణ్యత పై వసతి గృహ సం క్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీఓ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మనోహర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డితో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 21:**

ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని అర్హతలు కలిగిన ఉపాధ్యాయుల చేత ఉన్నతప్రమాణాలతో కూడిన మెరుగైన విద్య లభిస్తుందని ఎంఇవో రఘునందన్ రెడ్డి అన్నారు. మండలంలోని కంచనపల్లి, కోమల్ల గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సోమవారం బడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇవో రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య. సన్న బియ్యంతో ఉచిత మధ్యాహ్న భోజనం, స్కూల్ డ్రెస్లను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకే తమ పిల్లలను పంపించి ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో రాపోలు రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయుడు ఆకునూరి జాన్సుందర్, ఉపాధ్యాయులు సునీత, ప్రదీప్, సంతోష్ రెడ్డి, సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు కందుకూరి మల్లేషం గొంగళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-21(అక్షరం న్యూస్)**



చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందాడు. ప్రమాద వసత్తు బురద కుంట లో చిక్కుకోవడంతో అతడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎండీ రషీద్(46)గ్రామాము లో ని పెద్ద చెరువు లో తన స్నేహితుడు బాబ తో కలసి చేపలు పట్టడానికి వెళ్లాడు.ప్రమాద వశత్తు చెరువు లోని బురద కుంటలో చిక్కుకొని మృతి చెందడాని ఎస్ ఐ గణేష్ తెలిపారు. మృతుని భార్య షహనాజ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెపట్టినట్లు తెలిపారు మృతునికి ఒక కొడుకు, కూతురు కలరని తెలిపారు

## కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు ఎస్సై దీకొండ రమేష్

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)**



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుండ్లపల్లి గ్రామంలో ట్రాక్టర్ కిందపడి చనిపోయిన సంఘటన చోటు చేసుకుంది ఈ విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై దీకొండ రమేష్ విచారం చేపట్టారు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఎడవల్లి రాజు రెడ్డి వయసు 56 సంవత్సరాలు గుండ్లపల్లె గ్రామానికి చెందిన వ్యక్తి తన పొలం కోయమని అదే గ్రామానికి చెందిన అనంతరెడ్డి తన వరి పొలం హార్వెస్టర్తో పోస్తుండగా రాజిరెడ్డి తన పొలం పోయమని అనంతరెడ్డిని అడిగాడు అనంతరెడ్డి తన పొలం కోసిన తర్వాత రాజిరెడ్డి పొలం కోస్తారని చెప్పడంతో వరి కోస్తున్న సందర్భంగా రాజిరెడ్డి కూర్చొని ఉండగా అనంతరెడ్డి నిర్లక్ష్యంగా తన ట్రాక్టర్ తీయడంతో తలకు తీవ్ర గాయాలు కాగా వెంటనే 108 అంబులెన్స్ లో ఆస్పటల్ తరలించే క్రమంలో చనిపోయాడని కొడుకు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు

## పెద్దమ్మ ఆలయానికి ఫ్యాన్లు వితరణ



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)**

సమాజ సేవే పరమావధిగా జీవితం సాగిస్తున్న రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి దంపతులు తమ కుమారుడు రాగిడి ప్రజ్ఞా నాథ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పొత్కపల్లి గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజుల పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం నాలుగు ఫాన్లు అందజేశారు.. జీలకుంట గ్రామానికి చెందిన ఈ దంపతుల కుమారుడు ప్రజ్ఞా నాథ్ రెడ్డి అనారోగ్యం కారణంగా కన్నుమూసి తల్లిదండ్రులకి తీరాన్ని శోకాన్ని మిగిల్చారు . అప్పటినుంచి తమ కొడుకు మరణం నుంచి బయటకు రావడానికి కుమారుడి పేరిట సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు..వీటిలో భాగంగా జీలకుంట, కొమిరె గ్రామాల్లో బాల వికాస సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయడం జరిగింది.. వీటితో పాటు గత 7సంవత్సరాలుగా అనేక రకాల సేవ కార్యక్రమాలు చేస్తూ అందరికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు .. ఈ సందర్భంగా మంగ శ్రీనివాస్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ తమ కొడుకు తమ నుంచి భౌతికంగా దూరం అయినా కూడా అతని జ్ఞాపకార్థం ఇలా సేవలు చేస్తూ తమ కొడుకును చిరంజీవిగా చేసుకుంటున్నామని తెలిపారు..ఆలయాల అభివృద్ధికి , సామజిక సేవకు మునుమందు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.. ప్రజ్ఞ చిన్న వయసులో మరణించడము దురదృష్టకరమని .. పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని కోరుకుంటూ. మంగ శ్రీనివాసరెడ్డి దంపతులు చేస్తున్న సామజిక కార్యక్రమాలను ప్రశంసిస్తూ ముదిరాజ్ ల తరపున పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలియజేశారు.

## ప్రారంభమైన కంఠమహేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవాలు...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)**



శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి స్వగ్రామమైన కొండ వనమాల లో వారి కుల దైవం కంట మహేశ్వర స్వామి సురమాంబాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమైనట్లు వత్సవాయి రవి తెలిపారు. అందులో భాగంగా సోమవారం గౌడ కులస్తులందరూ మాలధారణ ధరించటంతో పాటుగా విగ్రహాలు ఊరేగింపు, గౌడ పురాణం,కార్యక్రమాలు ప్రారంభమైనట్లు తెలిపారు. మంగళవారం ఉదయం ఇంటింటా జలబిందెలు తీయటం,గుడి వద్ద గణపతి పూజ, పుణ్యా వచనం, మండపారాధన, నవగ్రహ పూజ, వాస్తు పూజ, గండ దీపం,గణపతి హెూమం కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి హెూమం కుంకుమ పూజ దీపోత్సవం జరుగునని తెలియజేశారు. బుధవారం ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగునుంది. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం గ్రామదేవతల పూజ,బోనాలు తీయడం, స్వామి కథ, స్వామి వారి కళ్యాణం జరగనుందని ఆయన తెలియజేశారు. స్వామివారి కల్యాణంతో ప్రాణప్రతిష్టతంతూ ముగుస్తుందని ఆయన తెలిపారు.

# స్థానిక సమస్యలపై ఆగ్రహించిన సిపిఐ(ఎం)

### సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తాం...సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

### సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తాం..తహశీల్దార్, ఎంపీడీవో, అధికారులు హామీ..

### వందలాది మంది ప్రజలతో భారీ ర్యాలీ..తహశీల్దార్ కార్యాలయం వద్ద మహాధర్నా..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 /వైరా (అక్షరంన్యూస్)**
ప్రభుత్వం, అదికారులు స్పందించి వెంటనే స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం హెచ్చరించారు. వైరా మండల పరిధిలోని పలు గ్రామాల్లోని స్థానిక సమస్యలపై సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా సర్వే చేయడం జరిగింది. సోమవారం
సర్వేలో వెలుగులోకి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) వైరా రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వందలాదిగా ప్రజలు భారీ ర్యాలీ చేశారు.
సిపిఎం కార్యాలయం బోడేపూడి భవన్ నుంచి తాహశీల్దార్ కార్యాలయం వరకు సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్, మండల అభివృద్ధి అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ భారీ ర్యాలీ, ధర్నాలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ పల్లెల్లో స్థానిక సమస్యలు అనేకం పార్టీ దృష్టికి వచ్చాయని అన్నారు. మిషన్ భగీరథ మంచినీరు అన్ని గ్రామాలకు సరఫరా జరగటం లేదని, గ్రామాల్లో వీధి లైట్ల సమస్య ఉందని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పారిశుద్ధ్యం కుంటు పడిందని అన్నారు. ఉపాధి హామీ పనికి బిల్లులు రావట్లేదని, అందరికీ ఉపాధి పని కల్పించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు మహిళలకు నెలకు 2500 రూపాయలు, భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు, బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులు అందరికీ ఉద్యోగాలు



కల్పించాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు, ఉద్యమాలు ఉధృతం చేస్తామని, భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలకు పార్టీ శ్రేణులు, ప్రజలు సన్నద్ధులై ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే గ్రామానికి 10 లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయతీలకు వెంటనే ఎన్నికలు జరిపించాలని, గత ప్రభుత్వం లాగే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజాగ్రహానికి గురి కావాల్సి వస్తుందని అన్నారు. స్థానిక ప్రజా సమస్యలపై అధికారులు, ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, మండల కమిటీ సభ్యులు కిలారు శ్రీనివాసరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, బాణాల వెంకట్రావమ్మ, బాజోజు రమణ, చిత్తారు నాగరాజు, కారుమంచి జయరావు, మేడా శరాబంది, షేక్ మొయిద్దీన్, షేక్ మజీద్, చిత్తార్ లక్ష్మణ్, షేక్ జానిమియా, గరిడేపల్లి సుబ్బారావు, తుమ్మల జాన్ పాపయ్య, రుద్రాక్షల వెంకటాచారి, బాణాల కృష్ణమాచారి, షేక్ మజీద్ బి, తాళ్లూరి నాగేశ్వరరావు, వెంపటి రాజా, నల్లమల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పగడాల దర్గమ్మ కి నివాళులర్పించిన... గోపిశెట్టి కె.వి



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 /తల్లాడ (అక్షరంన్యూస్)**
అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇటీవల వల్ల పగడాల దర్గమ్మ మృతి చెందారు. సోమవారం ఆమె దశదిన కర్మ కార్యక్రమములో పాల్గొని దర్గమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు కొమ్మినేని వెంకటేశ్వర్లు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మల్లవరం మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, కోసూరు వెంకటేశ్వర్లు, బాలభారతి విద్యాసంస్థల చైర్మన్ కోటగిరి ప్రవీణ్, గోవిందు శ్రీనివాసరావు, (ట్రాక్టర్) గోవింద్ సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో కార్గో సేవలు పునః ప్రారంభం...

### ప్రజలు కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలి...డిపో మేనేజర్ శంకర్ రావు..






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 /వైరా (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా వైరా బస్టాండులో కార్గో సేవలు పునః ప్రారంభం అయినాయని ప్రజలు కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని మధిర డిపో మేనేజర్ డి శంకర్ రావు కోరారు. సోమవారం వైరాలు కార్గో సేవలను పునః ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైరా బస్టాండ్ పరిధిలోని ప్రజలందరూ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అతి తక్కువ ధరతో వేగంగా భద్రంగా మీకు అతి చేరువగా సరుకు రవాణా చేయబడును అని ఆయన అన్నారు. ప్రజలందరూ ఆర్టీసీ కార్గో సేవలను ఉపయోగించుకుంటూ సత్వర వస్తు రవాణా సౌకర్యానికి సహకరించాలని ఆయన కోరారు. వైరాలో కార్గో సేవలు సిహెచ్ నాగేశ్వరరావు ఏజెంట్ ద్వారా అందుతాయని ప్రతి ఒక్కరూ 8106501302 నెంబర్ సంప్రదిస్తూ కార్గో సేవల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్గో ఆపరేషన్ టీం లీడర్ ఎస్కే మునీర్ పాషా, మధిర డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉపేందర్, వైరా స్టేషన్ మేనేజర్, కంట్రోలర్ ఏజెంట్ సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీలలో ప్రొఫెసర్ల కొరత.. పరేషాన్‌లో పరిశోధన!

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**
రాష్ట్రంలోని యూనివర్సిటీలలో ప్రొఫెసర్ల కొరత పరిశోధన విద్యపై ప్రభావం చూపుతున్నది. తగినంత మంది ప్రొఫెసర్లు లేక పరిశోధనలకు గైడెన్స్ కరువైంది. ఫలితంగా అసలు పరిశోధనలే మూలనపడ్డాయి. ఇప్పుడు ఇదే సాకుతో ఉస్మానియా, జేఎన్‌టీయూ వంటి కొన్ని యూనివర్సిటీలు ప్రైవేటు పరిశోధనలపై మొగ్గు చూపుతున్నాయి. పరిశోధనల కోసం ప్రైవేటు కాలేజీలలో ఐఐటీ, ఎన్‌ఐటీలలో పీహెచ్‌డీలు పూర్తిచేసి, ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారితో గైడెన్స్ పొందాలని చూస్తున్నాయి. ఈ మేరకు సర్కారీ వర్సిటీల పరిశోధన బాధ్యతలు ప్రైవేటు కాలేజీ ప్రొఫెసర్ల చేతుల్లో పెట్టబోతున్నారు. ఈ మేరకు ప్రైవేటు అఫిలియేషన్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రొఫెసర్లతో జేఎన్‌టీయూ అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. దీంతో భవి ష్యత్తు లో ప్రమాదం నెలకొనే అవకాశం ఉన్నదని సీనియర్ ప్రొఫెసర్లు హెచ్చరిస్తున్నారు. జేఎన్‌టీయూ సహా కొన్ని వర్సిటీలు తమ విద్యార్థుల పరిశోధన బాధ్యతలను ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల ప్రొఫెసర్ల చేతుల్లో పెట్టాలని భావిస్తున్నాయి. ఇప్పటికే ప్రైవేటు అఫిలియేషన్ కాలేజీలు, ప్రైవేటు వర్సిటీలతో ప్రభుత్వ యూనివర్సిటీలు విలవిల్లాడుతున్నాయి. ఇలాంటి స్థితిలో యూనివర్సిటీల్లో జరగాల్సిన పరిశోధనలు కూడా ప్రైవేటుబాట పడితే ఎలా అన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ విషయంలో జేఎన్‌టీయూ ఒక అడుగు ముందుకేసి కొత్త పంథాను అవలంబిస్తున్నది. ప్రైవేటు అఫిలియేషన్ ఇంజినీరింగ్ కాలేజీల ప్రొఫెసర్లతో సంప్రదింపులకు ఇప్పటికే శ్రీకారం చుట్టింది. ప్రైవేటు కాలేజీ ప్రొఫెసర్ల ఎంగేజ్.. ప్రొఫెసర్ పోస్టులు ఇప్పట్లో భర్తీకావని భావించిన జేఎన్‌టీయూ..

పరిశోధన విద్యపై ముందుకే సాగాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. ఆ వర్సిటీలో పరిశోధన విద్యార్థులకు అనుగుణంగా, గైడెన్స్ ఇచ్చే సీనియర్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు తగ్గిపోయారు. దీనికోసం ప్రైవేటు అఫిలియేషన్ ఇంజినీరింగ్ కాలేజీలపై ఆధారపడుతున్నారు. ఐఐటీ, ఎన్‌ఐటీ, సెంట్రల్ యూనివర్సిటీలలో పీహెచ్‌డీలు పూర్తిచేసి, ప్రస్తుతం ప్రైవేటు అఫిలియేషన్ ఇంజినీరింగ్ కాలేజీలలో ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారి సహాయం పొందబోతున్నారు. వారిచ్చే అంగీకారం ప్రకారం జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ సీట్లను పెంచుకోవాలని ఆ యూనివర్సిటీ యాజమాన్యం భావించిందని ఆ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఏర్పడే ఖాళీల ఆధారంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి విడుదలయ్యే పీహెచ్‌డీ నోటిఫికేషన్‌లో కనీసం 150 సీట్లకు తగ్గకుండా నోటిఫికేషన్ విడుదల చేయాలన్న ఆలోచనలో తామున్నామని డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. 2,060కి పైగా పోస్టులు ఖాళీ..రాష్ట్రంలో 12 వర్సిటీలలో 2,060కి పైగా ప్రొఫెసర్లతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొన్ని వర్సిటీలలో అసలు ప్రొఫెసర్లే లేకపోవడం గమనార్హం. వర్సిటీలలో ప్రొఫెసర్ల కొరత చాలా తీవ్రంగా ఉన్నదని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. కొన్ని వర్సిటీలు పరిశోధన విద్యార్థుల కోసం ప్రైవేటు కాలేజీల ప్రొఫెసర్లను ఆశ్రయిస్తున్నాయని, సొంత వర్సిటీలలో మానవ వనరులను పెంచుకోవడమే ఉత్తమమని పేర్కొన్నారు. ప్రైవేటు కాలేజీలపై ఆధారపడితే ముమ్ముందు చెడు ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు.

# బులియన్‌లో పెట్టుబడులు



ఉన్న లాభాలేంటి?.. అనుసరించాల్సిన వ్యూహాలేంటి?
నేటి ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులకు ఎన్నో మార్గాలున్నాయి. స్టాక్స్, బాండ్ల దగ్గర్నుంచి రియల్ ఎస్టేట్, మ్యూచువల్ ఫండ్ల వరకు మదుపునకు బోలెడు అవకాశాలు. తద్వారా ఒకప్పటితో పోల్చితే మనకున్న ఆదాయాన్ని అనేక రెట్లు పెంచుకోగలుగుతున్నాం కూడా. అయితే వీటన్నిటిలో బంగారంపై పెట్టుబడి అనేది ఎప్పటికీ ఎవర్‌గ్రీన్ అనే చెప్పాలి. ఇదో సురక్షిత, స్థిరమైన పెట్టుబడి కావడమే ఇందుకు కారణం. ఇక గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ అనేక రూపాల్లో ఉంటాయి. ఆభరణాలు, డిజిటల్ గోల్డ్, సావరిన్ బాండ్లు, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్, గోల్డ్ ఈటీఎఫ్‌లు ఇలా రకరకాలున్నాయి. అయినప్పటికీ భౌతిక రూపంలో బంగారపు కడ్డీలు, నాణేల్లో పెట్టుబడే అత్యంత సురక్షితం. అంతేగాక తెలివైన, చక్కని ఆలోచన. గోల్డ్, బులియన్‌కు మధ్య ప్రధాన తేడా దాని రూపం, స్వచ్ఛత, పెట్టుబడి కోణాలే. సాధారణంగా బులియన్.. బంగారు కడ్డీలు, నాణేల రూపంలో ఉంటుంది. అత్యంత స్వచ్ఛత, అత్యధిక విలువ దీని సొంతం. ఇక కడ్డీలు, నాణేల్లో గోల్డ్ లభించినా..

నగలు, బాండ్లు ఇతరత్రా రూపాల్లోనూ ఉంటుంది. స్వచ్ఛత, విలువల్లో వ్యత్యాసాలుంటాయి. అయితే బులియన్‌లోనే ఎందుకు మదుపు చేయాలంటే?..
భద్రత–స్థిరత్వం.. బులియన్ అత్యంత సురక్షితమైన పెట్టుబడి సాధనాల్లో ఒకటి. ఇతర రూపాల్లో కంటే ఇందులో బంగారం విలువ స్థిరంగా ఉంటుంది. పైగా ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం పరిస్థితుల్లో మరింత లాభదాయకంగా నిలుస్తుంది. ఈ క్రమంలోనే కచ్చితమైన రాబడులకు వీలుంటుంది.
నగదీకరణ..మనకు అవసరమైతే, ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడైనా నగదుగా మార్చుకోవడానికి అత్యంత సౌకర్యవంతంగా ఈ పుత్తడి ఉంటుంది. స్వచ్ఛత, విలువపరంగా ఎంతమాత్రం వేచిచూడాల్సిన పనిలేదు. రియల్ ఎస్టేట్, ఇతర బాండ్లలో, నగల్లో ఈ అవకాశాలు తక్కువ.
అవగాహన అక్కర్లేదు..బులియన్‌లో పెట్టుబడికి మార్కెట్ పరిజ్ఞానంతో పనిలేదు. స్టాక్ లేదా బాండ్ మార్కెట్లలో మార్కెట్ అవగాహన మదుపరులకు ఉండాల్సిందే. దీంతో కొత్తగా పెట్టుబడుల్లోకి వచ్చేవారు బులియన్ మార్కెట్‌ను వేదికగా ఎంచుకోవచ్చు.
సంస్కృతి..భారతీయుల సంస్కృతిలో బంగారం కూడా ఒక భాగమే. అందుకే చాలామంది పుత్తడిని ఓ విలువైన లోహంగానో, పెట్టుబడిగానో చూడటం కంటే దాన్ని ఓ సెంటిమెంట్‌గా భావిస్తారు. అందులో దైవత్వాన్నీ చూస్తారు. ఇదికూడా దేశీయ మార్కెట్‌లో పసిడికి వన్నె తగ్గకుండా చేస్తున్నది.
పెట్టుబడికి వ్యూహాలు..ప్రతీ పెట్టుబడిలోనూ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే మరింత రాబడులను ఒడిసి పట్టుకోవచ్చు. బంగారం విషయంలోనూ ఇంతే. అందుకున్న మార్గాలను పరిశీలిస్తే..చిన్నచిన్నగా..చిన్నచిన్నగా పెట్టుబడులు పెట్టడం.. ఓ ప్రభావవంతమైన వ్యూహం అని చెప్పవచ్చు. మార్కెట్ పరిస్థితులనుబట్టి క్రమేణా మన పెట్టుబడులను పెంచుతూపోవాలి. దీనివల్ల ఆకస్మిక నష్టాలను అధిగమించవచ్చు.
నాణేలు, కడ్డీల్లో... మొదట్లో నాణేలపై పెట్టుబడులు పెట్టవచ్చు. ఈ ట్రేడింగ్ సులభంగా ఉంటుంది. ఆ తర్వాత పెద్దపెద్ద కడ్డీలవైపు వెళ్లాలి. ఈ మార్పు.. అమ్మకాలు, మీ పసిడి ఆస్తుల నిర్వహణను రక్షణాత్మకంగా మార్చగలదు.
మార్కెట్ ట్రెండ్స్..ప్రస్తుత మార్కెట్ ట్రెండ్‌నుబట్టి నిర్ణయాలు తీసుకోవడం ఉత్తమం. గోల్డ్ మార్కెట్‌నూ అనేక అంశాలు ప్రభావితం చేస్తూంటాయి. ద్రవ్యోల్బణం, భౌగోళిక–రాజకీయ అనిశ్చితులు కీలకం. కాబట్టి ఇతర మార్కెట్లు క్షీణిస్తుంటే.. గోల్డ్‌కు డిమాండ్ ఉంటుందని గుడ్డిగా అనుసరించకూడదు. పరిస్థితులనుబట్టి పెట్టుబడుల కోసం ముందుకెళ్లాలి.
నిల్వ..భౌతిక బంగారంపై పెట్టుబడులు పెడుతున్నప్పుడు బ్యాంక్ లాకర్లు లేదా ప్రొఫెషనల్ వాల్ట్ సర్వీసులను మీ బులియన్ నిల్వల కోసం ఎంచుకోవడం ఉత్తమమని మరువద్దు.
పన్నులు..దేశీయంగా పసిడి క్రయవిక్రయాలు చేసేటప్పుడు పన్నులను చూసుకోవాలి. అప్పుడప్పుడు పన్నులు ఎక్కువగా ఉంటుంటాయి. దీనివల్ల వచ్చే లాభాలు పన్ను చెల్లింపులకే పోతాయి. కనుక పన్ను మినహాయింపులు, పన్నుల నుంచి చట్టబద్ధంగా ఉండే వెసులుబాట్లను తెలుసుకోవడం లాభదాయకం.
చివరగా..ప్రస్తుతం దేశ, విదేశీ మార్కెట్లలో బంగారం ధరలు రికార్డు స్థాయిల్లో పరుగులు పెడుతున్నాయి. దేశీయంగా తులం ధర లక్ష రూపాయలకు చేరువైంది. ఈ నేపథ్యంలో పసిడి కొనుగోళ్లపై ఆచితూచి ముందుకెళ్లడం మంచిది. పెద్ద ఎత్తున కొనాలనుకున్నప్పుడు మార్కెట్ పరిణామాలను పరిశీలిస్తూ వెళ్లడమే తెలివైన మార్గం.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఉద్యోగుల సంక్షేమ సంఘ నూతన అధ్యక్షులుగా అన్నెం శ్రీనివాస్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్: శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఉద్యోగుల సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం టిఎన్జీవోస్ వారి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా అన్నెం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా రవికుమార్ శర్మ, కోశాధికారిగా రాకేష్, గౌరవ అధ్యక్షులుగా మురళి కృష్ణమాచార్యులు, రామ స్వరూప్, స్థలశాయి, భవాని రామకృష్ణ శ్రావణ్, రవీందర్ కార్యవర్గ సభ్యులుగా సాయిబాబు నందా చమ్మరాజు సతీష్ లక్ష్మణరావు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కత్తి శ్రీనివాస్ కిషోర్ విష్ణు చార్యులు తదితర ఆలయ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ : పట్టణంలో ఉన్నటువంటి శాఖ గ్రంథాలయానికి ఈ రోజున ప్రముఖ సంఘ సేవకులు లయన్ గాదె మాధవ రెడ్డి ద్వారా సదా లత కుటుంబ సభ్యులు ఇంజనీరింగ్ విభాగంలో సి ఇ సి బుక్స్ సుమారు 25వేల రూపాయల పుస్తకాలు లైబ్రరీ జానీ కి అందజేసిన గాదె మాధవరెడ్డి... లైబ్రేరియన్ జానీ మాట్లాడుతూ గతంలో 2016లో మరియు 2018లో మాధవ రెడ్డి తల్లిదండ్రుల పేరు మీద బుక్స్ ఇవ్వటం జరిగింది అలాగే ఒక ఐదు ఫ్యాన్లు కూడా ఇవ్వడం జరిగింది అదే గొప్ప మనసుతో ఈ రోజున సుమారు 25 వేల రూపాయల ఇంజనీరింగ్ బుక్స్ వారి ద్వారా ఇప్పించటం ఎంతో సంతోషకరమని వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు లైబ్రేరియన్ జాని తెలిపారు.. మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పోలీస్ కానిస్టేబుల్ గా వీఆర్వోలుగా గ్రూప్ 3 గ్రూప్ 4 గా అలాగే అన్ని రకాల సంస్థలలో కూడా ఈ పది సంవత్సరాలలో చాలామంది ఉద్యోగాలు సాధించటం చాలా గొప్ప విషయమని ఇంకా ఎంతో మందికి ఈ పుస్తకాలు దోహదపడతాయని ఈ చుట్టుపక్కల ప్రాంతాల వారందరూ కూడా వచ్చి ఈ బుక్స్ ని వినియోగించుకోవాలని ఖచ్చితమైన ఉద్యోగాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు వారి సూచన మేరకు శాఖ గ్రంథాలయానికి బుక్స్ అందజేసిన సదాలత కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు గాదె మాధవరెడ్డి. లైబ్రేరియన్ జానీ. గ్రంథాలయంలో పాఠకులు పాల్గొన్నారు

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కుంజా సంతోష్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర స్థాయి కమిటీ ఇటీవల నిర్వహించిన నియామక ప్రక్రియలో భాగంగా, పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు కుంజా సంతోష్ కుమార్ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుంజా సంతోష్ కుమార్ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ జేపీ నడ్డా కి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ కి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్ కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సమయంలో, గిరిజనుల హక్కుల కోసం కృషి చేయడం, గిరిజన యువతలో చైతన్యం నింపడం, పార్టీ సిద్ధాంతాలను, పార్టీ కార్యకలాపాలను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావజాలాన్ని రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోకి తీసుకెళ్లేందుకు తన శక్తివంచనలేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# వార్షికోత్సవంలో అలరించిన జడ కోలాటం పాట







ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 21(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై జి కొంద రమేష్ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు. పదివేల రూపాయల బహుమతులు తన సొంత ఖర్చులతో తీసుకొచ్చిన రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా దీకొండ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధతో చదువుతే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు పునర్జన్మ నిచ్చి గొప్ప విద్యావంతులను చేసి ప్రపంచానికి పరిచయం చేస్తారని అదేవిధంగా మొబైల్ ఫోన్లతో యువత చెడు మార్గాలకు ఎంచుకోకుండా మంచి గురువుల దగ్గర మంచి చదువు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అదేవిధంగా ప్రభుత్వం పాఠశాలలో అనేక సౌకర్యాలను కల్పించిందని నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఒక ఎస్ఐగా పదోన్నతులు పొందానని అదేవిధంగా ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని సూచించారు అదేవిధంగా మన మండలానికి పిఎం సి ఈ పాఠశాలకు రావడం వాటితో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించొచ్చని అన్నారు ప్రతి పాఠశాలలో ఒక పోలీసు అధికారులు నియమించామని ఎవరు ఎలాంటి చదువులు చదువుతున్నారు ఎవరు ఏం చేస్తున్నారని విషయంపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని విద్యార్థులు చాలా జాగ్రత్తగా చదువుకొని మంచి భవిష్యత్తు ఎంచుకోవాలని సూచించారు

ఈ సందర్భంగా రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

ఈ పాఠశాల ఎందర్నో విద్యావంతులను చేసిందని ఈ పాఠశాలలో చదివిన వారు అనేక రంగాల్లో ఉన్నారని ఈ పాఠశాల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పనకు మా వంతు సహకారం అందిస్తామని అన్నారు ఈ సందర్భంగా మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని ఎలాంటి అర్హత లేని వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని అలాంటి వ్యక్తుల మోజులో పడి మనమందరం ప్రైవేటు పాఠశాలకు పిల్లలను పంపించి మనమే పిల్లల జీవితాలను తుంచేస్తున్నామని



ప్రభుత్వ పాఠశాలలో అన్ని అంగుళాలతో అన్ని సౌకర్యాలతో మంచి బోధన మంచి వాతావరణంలో విద్యాబోధన జరుగుతుందని దాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు

### ఎంఈఓ వై రమేష్ మాట్లాడుతూ

పాఠశాలలో విద్యార్థులకు మంచి బోధన మంచి విద్యను అందించడానికి మేము ఎప్పటికీ సిద్ధంగా ఉంటామని తల్లిదండ్రులు పిల్లలపై పొద్దున సాయంత్రం ఒక గంట వారు ఏం చేస్తున్నారు వాళ్ళు ఏం చదువుతున్నారు అనే దానిపై గమనించాలని లేకపోతే విద్యార్థులు చెడు మార్గం పట్టే అవకాశాలు ఉన్నాయని అదే విధంగా గురువు అంటే భయం భక్తి బాధ్యత కలిగి ఉండాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు అదేవిధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ప్రతినెల సమావేశానికి హాజరై పిల్లల విద్యా బోధన ఎలా ఉంది ఏ సబ్జెక్టు యాక్టివ్ గా ఉన్నాడు ఏ సబ్జెక్టుల వెనుకబడి ఉన్నాడు మీరు తెలుసుకొని మాకు చెప్పగలిగితే విద్యార్థులను ఇలాంటి జాగ్రత్తలు తీసుకోను మా ఉపాధ్యాయులు తీసుకుంటారని తప్పకుండా ఓదెల మండలంలోని ఈ పు

పోత్కపల్లి పాఠశాలకు ఆరో తరగతి నుండి టాపులు కంప్యూటర్లు ఉన్నాయని ఇకనుండి ఈ స్కూలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తుందని సకల సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వమే సమకూర్చదని అన్నారు అదేవిధంగా మీకు వ్యవసాయం చేసే పంటలు ఎలాగో మాకు కూడా విద్యార్థులను అలానే కాపాడుకునే బాధ్యత మాదని వారిని ప్రయోజకులను చేయడమే మా లక్ష్యం అని దీనికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఆలోచన చేయాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు అలరించారు అందులో జడ కోలాటం పాట అందర్నీ ఆకట్టుకుందిఈ కార్యక్రమంలో ఎస్సై ది కొండ రమేష్. మండల విద్యా అధికారి వై రమేష్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సిరి శెట్టి రాహుల్ గౌడ్ మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి చొప్పరి రాజయ్య రాగిడి మంగా శ్రీనివాసరెడ్డి రెడ్డి రజినీకాంత్ తోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కబ్జాలకు గురౌతున్న ప్రభుత్వ భూములను స్వాధీన పరుచుకోవాలి

ములుగు/నూగూరు వెంకటాపురం/ఏప్రిల్ 21/అక్షరం న్యూస్:-

మండల వ్యాప్తంగా కబ్జాలకు గురౌవుతున్న ప్రభుత్వ భూములను గుర్తించి రెవిన్యూ అధి కారులు వెంటనే స్వాధీన పరుచుకోవాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో కోరం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో వీరభద్రవరం జెడ్,అంకన్న గూడెం జెడ్ రెవిన్యూ గ్రామాల్లో కొందరు గిరిజనేతరులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి బినామీ పేర్లతో అక్రమ పట్టాలను పొందారని ఆరోపించారు. వాటిపై విచారణ జరిపించి అక్రమంగా పొందిన పట్టాలను రద్దు చేయాలని అన్నారు. వెంకటా పురం జెడ్ 69 మరియు వాడగూడెం సర్వే నెంబర్ 44 లో గిరిజనేతరలు 1/70 చట్టాన్ని ఉల్లంఘించి గుడిసెలు నిర్మించారని అన్నారు. రెవిన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా అలసత్వాన్ని ప్రదర్శి స్తున్నారని విమర్శించారు. ఆదివాసి చట్టాలను, ఏజెన్సీ ప్రాంత భూ హక్కులను పరిరక్షించాల్సిన రెవిన్యూ యంత్రాంగం చట్టఉల్లంఘనకు పరోక్ష సహకారం అందిస్తుందని మండిపడ్డారు. అధి కారులకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ భూముల కబ్జాలను అడ్డుకొని గుడిసెలను తొలగించి అట్టి భూములను స్వాధీన పరుచు కోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పూనెం నాగరాజు, తాటి శ్రీనాథ్, ప్రసాద్, పూణేం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రివర్ సైడ్ రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం...

### డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ గవర్నర్ 2023/24

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ : రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం అధ్యక్షులు డా.మదిపెద్ది రమేష్ బాబు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు వారి సహకారంతో వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోటరీ తాజా మాజీ గవర్నర్ డాక్టర్ భూశిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ....భద్రాద్రి లో రోటరీ క్లబ్ రివర్ సైడ్ సేవలు అభినందనీయమని, పేద వారికి సేవ చేయటం ఎంతో ఆనందం కలిగిస్తుందని, వికలాంగులైన ఆళ్ల సారిక, బొక్క భానుతేజ, మాధవి గార్లకు వీల్ చైర్ లు ఇవ్వడం సంతోషంగా ఉందని చెప్పారు. క్లబ్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు 5 వీల్ చైర్ లు పంపిణి చేశామని మరో మూడు ఈరోజు వికలాంగులకు పంచడం ఆనందం గా ఉందని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిగా పాల్గొన్న ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ గోళ్ళ భూపతిరావు విశిష్టతగా పాల్గొని రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ సేవలు అద్భుతంగా ఉన్నాయని, గతంలో కూడా పేద మహిళలకు కుట్టుమిషన్లు వీల్ చైర్స్ పంపిణీ చేశారని ఈ కార్యక్రమంలో తనని కూడా



ఆహ్వానించి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి గంజి సంపత్ , కోశాధికారి ధనకొండ రాఘవయ్య, క్లబ్ సభ్యులు బాచినేని రామకృష్ణ,.హరిత మిత్ర డాక్టర్ గోళ్ల భూపతి రావు మరియు యశోద ఫౌండేషన్ సభ్యులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు , మేకల లత, రాయల రాము,అప్పనదాస్ బాబు ,రాజు పెరియార్ తదితరులు పాల్గొనడం జరిగిందని క్లబ్బు కార్యదర్శి గంజి సంపత్ తెలియజేశారు.


## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 21/అక్షరం న్యూస్ :గత30సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రాంతంలో ఎంఆర్ పి ఎస్ ఉద్యమాలను ఉధృతంగా నడిపించి మొక్కపోనీ విశ్వాసముతో అవిశ్రామ కృ షిచేసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగతో కలిసి నడుస్తున్న తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కంతి పద్మారావు కు సోమవారం ఎల్లారెడ్డి అంబేద్కర్ సంఘం సీని యర్ నాయకుడు బిట్ల సురేందర్ అంబేద్క ర్ సంఘం సభ్యులతో కలిసి ఘనంగా స న్మానించారు అనంతరం నూతనంగా మండలఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రోళ్ల ఎల్లు బాబును సన్మానించారు ఈ కార్యక్రమంలో కొంగంటి సంజీవులు అంబే ద్కర్ సంఘం నాయకులు ఉన్నారు

# బాధితులు అండగా .. అక్షరం

- కోట్లు గడించిన కంత్రి భాస్కర్ కథనానికి అనూహ్య స్పందన...
- పెద్ద ఎత్తున అక్షరం ని సంప్రదించిన బాధితులు..
- పూర్తి వివరాలతో అక్షరం త్వరలో పూర్తి సమాచారంతో కథనాన్ని ప్రచురిస్తుందని బాధితులకు బాసటగా న్యాయ సహాయం చేస్తుందని హామీ...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అక్షరం జిల్లా క్రైమ్/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ :

భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతంలో సామాన్యుల్ని మధ్యతరగతి కుటుంబాలని టార్గెట్ చేసి మల్టీ లెవెల్ స్కీములతో పెట్టుబడి పెట్టించిన లక్కీ భాస్కర్లు ఎంతమందో తెలియడం లేదు చాలామంది భాస్కర్లు ఉలికి పడినట్లు అక్షరం ప్రతినిధులకు కాల్ చేసి వివరాలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఒకసారిగా అక్షరం కథనం వెలువడిన తర్వాత కొన్ని వందల మంది బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి వారు పెట్టిన పెట్టుబడి వారికి ఎవరు ఏం మాటలు చెప్పారు పూర్తి వివరాలను అక్షరం కి అందజేశారు. ఒక ఉన్నత సంస్థలో క్యాజువల్ గా పనిచేస్తూ వారు దాదాపు వారి సర్వీస్ కాలంలో దాచిపెట్టుకున్న పిఎఫ్ డబ్బులు కూడా విత్ డ్రా చేసి మరి యాప్ లో పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. కొందరు ఉద్యోగస్తులు బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకొని కూడా లక్ష రూపాయలను ఈ యాప్ లో ఇన్వెస్ట్ చేసినట్టు సమాచారం. ఈ యాప్ లో అందరు బాధితులేనా ఎవర్ని ఎవరు మోసం చేశారు ఎవరు ఎక్కడి నుంచి ఈ యాప్ ని స్టార్ట్ చేశారు అక్షరం పూర్తి సమాచారాన్ని సేకరిస్తుంది .

ఏజెంట్లు కూడా ఆ సంస్థ బారిన పడ్డారా !? ఏది నిజం పూర్తి వివరాలతో అక్షరం మూడో కథనం త్వరలో

# పాకాల దుర్గా ప్రసాద్ కు సేవా రత్న పురస్కారం...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 21 /అక్షరం న్యూస్ : లో ప్రముఖ కాంట్రాక్టర్ ప్రజాసేవ కార్యక్రమాల లో ముందు ఉండి అన్నింటా నేను వున్న ను అని అడిగిన వారికి కాదనకుండా సహాయం చేసే గుణం కలిగిన వ్యక్తికి ఎల్ సి ఎఫ్ ఫౌండేషన్ ఒంగోలు వారు జాతీయ సేవా రత్న అవార్డ్ కి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారి గృహంలో నిర్వహించిన కార్యక్రమం లో భద్రాద్రి పట్టణ ప్రముఖులు హరితమిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు , శ్రీ తాండ్ర రమణ రావు, శ్రీ డాక్టర్ కృష్ణ ప్రసాద్ , శ్రీ సుబ్బారావ్, శ్రీ ఆదర్శ కుమార్, శ్రీ శంకర్ రావు, శ్రీ రామిరెడ్డి , శ్రీ శంఖ రావు, శ్రీ తిరుమల రావు, శ్రీ అజీమ్, శ్రీ శరత్, శ్రీ వెంకటాచారి, శ్రీ మూర్తి తదితరులు కలసి పాకల దుర్గా ప్రసాద్ కి పూలమాల శాలువాతో సత్కరించి జాతీయ సేవా రత్న అవార్డ్ ను అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పేద వారికి సేవ చేయడం నా బాధ్యత అని భవిష్యత్తు లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు భద్రాద్రి మిత్రులతో కలసి నిర్వహిస్తానని తెలియ చేసారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత బీఆర్ఎస్ పార్టీదే

- మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు
- భద్రాచలంలో ఉద్యమకారుల సదస్సులో పాల్గొని మాట్లాడిన జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ : భద్రాచలంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, ఉద్యమకారుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు.. ఖ్యలు.. కేసీఆర్ కి, పార్టీ కార్యకర్తలకు వారిధిగా ఉంటాను. నేను కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి నేను తీసుకెళ్తాను ఏ చిన్న అవసరమున్నా నన్ను కార్యకర్తలు సంప్రదించవచ్చు.కార్యకర్తలను కాపాడుకోవడాన్ని బాధ్యతగా భావిస్తాను. తెలంగాణను కాపాడడమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యం .కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుంది. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉంది. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారు. 2004లో చచ్చిన పీనుగలా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చింది. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించింది. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టుకొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదు లక్షా 60 వేల కోట్లుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని చెబుతున్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు పెట్టింది. ఆ 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణ మాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు. కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు. 50 శాతం మందికి రైతు భరోసా రాలేదు. మరి ఈ 10 వేల కోట్లు ఎక్కడ పోయినట్లు ? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలి. ప్రస్తుత పాలకులు చూడడానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు. కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా.కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్ గా నిలబెట్టిన ఘనత కేసీఆర్ ది. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారు.తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి 1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన ద్రోహి. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే. అలాంటి ద్రోహులను చాలా చూశాం... కుట్రలను చూశాం.బీఆర్ఎస్ కార్యకర్తలు ఏమరపాటుగా ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ తెలంగాణను ఆగం చేస్తుంది. మోసపోతే గోస పడుతారని కేసీఆర్ పదే పదే అన్నారు

# కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.



ములుగు/నూగూరు వెంకటాపురం/ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్:-

షెడ్యూల్ ప్రాంత భూ చట్టాలు,హక్కులు అమ లు చేయాలని కోరుతూ మే 5వ తారీఖున చేపట్టబోయే కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని ఏ.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూణెం శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..1970 సంవత్సర తర్వాత ఏజెన్సీ ప్రాంతంలోకి వలస వచ్చిన గిరిజనేతరుల కారణంగా ఆదివాసులు ఆర్థిక,సామాజిక దోపిడీకి,అన్యాయానికి గురౌ తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతాలకు వర్తింపజేసిన న్యాయ పాలన, చట్టాలు,నిబంధనలు,హక్కులు,భూస్వాధీనానికి అక్రమ మార్గాలకు అడ్డుకట్ట వేయలేక పోయా యని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివా సుల ఆర్థిక పరిస్థితి రోజు రోజుకు దిగజారి పోతూ ఉంటే..గిరిజనేతరులు ఆర్థికంగా,రాజ కీయంగా వృద్ధి చెందుతూ తమ ఆధిపత్యాన్ని పెంపొందించుకుంటున్నారని ధ్వజమెత్తారు. గిరిజనులకు భూమిపై ఉన్న సహజ హక్కు నిర్వీర్యం కాకూడదనే ఉద్దేశంతోనే బ్రిటిష్ పాల నలోనే చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు ములుగు జిల్లా కన్వీనర్ గా పరిశిక సతీష్,కో కన్వీనర్ టింగబుచ్చయ్య,కుర్సం శివ శంకర్,తాటి రామచందర్,పాయం భారతి లను నియ మించడం జరిగింద న్నారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దనసరి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి బోదె బోయిన స్వాతి,ఇర్ప రాజేష్,సనప విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి..**




సంగారెడ్డి/అందోల్/రాయికోడ్/ ఏప్రిల్ 21 / అక్షరం న్యూస్ - :భూముల సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి చౌరస్తా లో గల ఎస్ఎస్ పటేల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సుకు కలెక్టరు ముఖ్య అతిథిగా విచ్చేసారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి ధరణిలోని సమస్యలను తొలగించి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, దీని వలన ప్రతి ఒక్కరి భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుందని అన్నారు. ధరణిలో సమస్యలను,దాని వల్ల నష్టపోయిన వారికి మేలు చేయాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో కృషి చేసి ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. రాయికోడ్ మండల రైతులు ఈ భూభారతి చట్టం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనుభవం కలిగిన రిటైర్ ఉద్యోగులు, నిపుణులు ఎంతో మందితో చర్చించి ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందిందన్నారు.ధరణిలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారలు, హక్కులు లేకుండా,ప్రతి సమస్యకు కోర్టుకు వెళ్లవలసి ఉండేదని, ప్రతి ఒక్కరు కోర్టుకు వెళ్లలేనందున అధిక సంఖ్యలో సమస్యలు మిగిలిపోయాయని కలెక్టరు తెలిపారు. కోర్టులకు వెళ్లకుండా రెవెన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించే విధంగా భూ భారతి చట్టంలో తహాశీల్దారు స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే వెసలుబాటు కల్పిస్తామన్నారు. ధరణిలో భూ కొనుగోలు, అమ్మకాలే కాకుండా భూరికార్డులలో పేర్ల మార్పులకు కూడా చాలా ఇబ్బంది కలిగిందని అన్నారు. ధరణిలో నష్టపోయినవారు ఇప్పటికి కొత మందికి న్యాయం జరగలేదని,భూ భారతి చట్టం ద్వారా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా ఈ చట్టం ఉపయోగప డుతుందన్నారు. ఈ భూధార్ విజయవంతమైతే భవిష్యత్తు తరాలకు ఎలాంటి భూ ఆక్రమణ సమస్యలు ఉండబోవన్నారు.

ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జాయింట్ కలెక్టర్ మాధవి, ఆర్డీఓ రాంరెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఏ. జగదీష్, తహసీల్దార్ ఎఫ్ ఏ సి కె. విజయ్ కుమార్, ఎంపీడీఓ ఏం ఏ షరీఫ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ గొల్ల అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ %ಡ% వైస్ చైర్మన్ ఏం.సుధాకర్ రెడ్డి, వినయ్ కుమార్, నాయకులు బాలాజీ నర్సింలు,పి. కేదారినాథ్ పాటిల్, సిద్దప్ప పాటిల్,బస్వారాజ్ పాటిల్ పి.సతీష్ కుమార్, సతీష్ కులకర్ణి, ఎల్గొయ్ లక్ష్మణ్ తదితరులు మరియు ఆయా గ్రామాల రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 673 వాహనదారులు...

**వాహనాలు నడుపుతున్న 21 మంది మైనర్ డ్రైవర్లపై కేసులు నమోదు..**

**వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)

ఏప్రియల్ 20 రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన 673 మందితో పాటు నిబంధనలు విరుద్ధంగా రోడ్లపై వాహనాలు నడుపుతున్న 21 మంది మైనర్ డ్రైవర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోవడం, ప్రమాదాల బారిన పడడమే కాకుండా కుటుంబాలకు శిక్ష వేసిన వారు అవుతున్నారని తెలిపారు. మద్యం సేవించి వాహనాల నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యల కోసం న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నామని పెర్కొన్నారు. ఇప్పటికే పలువురికి ఒక రోజు చొప్పున జైలు శిక్ష/ జరిమానా విధించడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా శని, ఆది వారాలలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో అయా రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హజరుపరచగా గౌరవ న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుయని,మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని సూచించారు.

## ఎన్టిపిసి లో మెన్స్ ఫుటు సాల్ ప్రారంభం.





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి మహాత్మా గాంధీ స్టేడియంలో సోమవారం రాత్రి ఫుట్ సాల్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎన్టిపిసి జనరల్ మేనేజర్ త్రిపాటి ప్రారంభించారు. మొత్తం ఎనిమిది జట్లు ఈ పోటీలో పాల్గొంటున్నాయి ఫుట్బాల్ మాదిరిగానే ఉండే ఈ క్రీడా చిన్న మైదానంలో జరుగుతుంది ఆటగాళ్లు కూడా చేరవైపు అయిదుగురు మాత్రమే ఉంటారు. మొత్తం రెండు విభాగాల్లో లీగ్ సిస్టం లో వారం రోజులపాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు ఎన్ టి పి సి స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ జెట్లీ కమిటీ ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రం లో వస్తువుల పంపిణీ చేసిన సన్ రైజ్ సంస్థ...

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ నారాయణపురం గ్రామంలో

అంగన్వాడీ కేంద్రం లో ఏనుగు రాఘవయ్య జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో బేబీ చైర్స్, గర్భిణీ స్త్రీలకు, బాలింతలు కొరకు కుర్చీలు, ఫ్యాన్, మంచినీళ్ళ క్యాన్, ర్యాక్, టేబుల్ మొదలైన సుమారు

10 వేల రూపాయల విలువైన వస్తువులు అందజేశారు . ఈ కార్యక్రమంలో తల్లాడ ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ ఈ సంస్థ వారు చేపట్టిన అన్ని కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. తల్లాడ తాహశీల్దార్ వి సురేష్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం లో అవసరమైన వస్తువులు అందజేయటం అభినందనీయం అన్నారు, అంగన్వాడీ కేంద్రం నకు అవసరమైన కరెంట్ ను పంచాయతీ వారి ద్వారా ఏర్పాటు చేయిస్తామన్నారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు మాట్లాడుతూ తమ తండ్రి జయంతి సందర్భంగా చిన్న పిల్లలకు అవసరమైన వస్తువులు అందజేయటం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్, ఉపాధ్యక్షుడు ఏనుగు శివ రాఘవ, పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

## ఏసీబీకి చిక్కిన అవినీతి ఆర్ ఐ



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 21 : జనగామ జిల్లాలోని చిల్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ దాడులు చేయగా ఆర్ ఐ వినీత్ కుమార్ లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. భూ సర్వే కోసం ఆవుల లింగయ్య వద్ద డిమాండ్ చేయగా బాధితులు సోమవారం రూ. 26 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులురెడ్ హ్యాడెండ్ గా పట్టుకున్నారు. అనంతరం ఆర్ ఐని అరెస్ట్ చేసి కోర్టుకు, తరలించనున్నట్లు అధికారులు తెలిపారు

## క్రీడా నైపుణ్యం పెంచుకుంటేనే రాణింపు...

**యువత క్రీడా, సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించాలి..**

**క్రీడా మైదానాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి జరుగుతోంది..**




కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 21/అక్షరం న్యూస్ – : గ్రామ, పట్టణ స్థాయి క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడపై నైపుణ్యాన్ని పెంచుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడా కారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ యువత క్రీడా, సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెంచడమే కాకుండా ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు. యువత అసాంఘిక శక్తులవైపు ఆకర్షితులు కాకుండా భవిషత్తును తీర్చి దిద్దికోవాలని సూచించారు. క్రీడా కారులను ప్రోత్సహించేందుకు క్రీడా మైదానాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించడం జరిగిందని, మరిన్ని నిధులు కేటాయించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. క్రీడాకారులు గెలుపు, ఓటమిని సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వాహకులు కూనంనేనిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కందుల భాస్కర్, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, తోట రాజు, దాసరి శ్రీను, బొంకూరి పరమేష్, నిర్వాహకులు స్టార్లిన్, నరేందర్, జేమ్స్, సాయి, బిట్టు, సంతోష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నాయకులు దిరిశాల దాసురావు, మాజీ జడ్పీటీసీ ప్రమీల దంపతులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 /తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తనయ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల నాయకులు దిరిశాల దాసురావు, తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల దంపతులు కలిశారు. ఆదివారం రాత్రి కల్లూరు మండలంలోని లింగాల గ్రామంలో ఓ నూతన గృహప్రవేశానికి కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసురావు దంపతులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కవితకు వారిని పరిచయం చేసి కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# యువతకు ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం అమలు....

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు
- 100కు పైగా కంపెనీలలో 5 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ..
- త్వరలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కసరత్తు..
- 9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం..
- యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలి..
- మధిర పట్టణం రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన
- జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)

కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి ఉద్యోగ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ

రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలకులు యువత ను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు.

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేసి జాబ్ కేలండర్ విడుదల చేసామని, మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని అన్నారు.

రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్ లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళ జాతుల సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామని అన్నారు.

మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని, స్వయం ఉపాధి కోసం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించామని అన్నారు.

చదువు పూర్తి చేసుకున్న వారు ఖాళీగా ఉండకుండా, సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని, ఇక్కడ ఉద్యోగం పొందిన వారు ఇక్కడితోనే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన జీతంతో వారి జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేడు మధిర పట్టణంలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు.

యువత రాష్ట్రానికి గొప్ప వనరు అని, రాష్ట్ర జిడిపి పెరుగుదలకు, కుటుంబ బాగు కోసం, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత సంఘ విద్రోహ శక్తులకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, చివరి వయసులో తల్లిదండ్రులను బాధపడకుండా చూసుకోవాలని, యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారురాష్ట్రంలోని యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఆలోచనతో 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఈ పాఠశాలల ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని, చిన్న ఉద్యోగమైన మనం చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు.

యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళాలో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మేగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎంకు ఇంచార్జి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా ఉద్యోగ మేళాలో సింగరేణి జనరల్ మేనేజర్ సాలీం రాజు, వివిధ కంపెనీల ప్రతినిధులు, యువత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలన్నిటికీ పరిష్కారం..



**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించింది..**

**రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి**

**ఖమ్మం రూరల్ మండల రైతు అవగాహన సదస్సులో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్: గత పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ధరణి పేరిట రైతులను చాలా ఇబ్బంది పెట్టారని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏడాది పాటు ఎంతో శోధించి భూ భారతి చట్టాన్ని రూపొందించారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం లో నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా.. అసైన్డ్, సీలింగ్, సాదా బైనామా.. తదితర భూ సమస్యలకు కచ్చితంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో రైతుల గోసలు పట్టించుకున్న నాథుడే లేరని అన్నారు తనకు మాదాపూర్ గ్రామంలో 40 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని కరోనా సమయంలో రెండేళ్లు ఆ గ్రామ వెళ్ళకపోవడంతో వేరే ప్రాంతంలో ఉండే ఒక వ్యక్తిపై కొంత భూమి ఎక్కిందని అప్పట్లో ధరణి ద్వారా సమస్య పరిష్కారం కాకపోవటంతో కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చిందని ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ యం. యల్.సి. బాలసాని లక్ష్మీనారాయణ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీమతి శ్రీజ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆర్డిఓ నరసింహారావు హాజరైనారు. ఈ సదస్సులో రైతులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ గుడి ఛైర్మన్ వీరారెడ్డి, సంఘమేశ్వర స్వామి ఛైర్మన్ .. మద్ది వీరారెడ్డి, బుజంగారెడ్డి ఏ. యం. సి డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి , మద్ది కిశోర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు బోడ వెంకన్న, పేరుమళ్ళ రవి, ధరవత్ బాబు, తేజవత్ పంతులు, బానోత్ పాప నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# కర్నాటకలో ప్రత్యక్షమైన ఎన్టీఆర్

**ప్రశాంత్ నీల్ సినిమా కోసం వచ్చినట్లు సమాచారం**



యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తుంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోగా పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత వచ్చిన దేవర చిత్రంతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నాడు. దేవర తర్వాత ఎన్టీఆర్ ఏ హీరోతో సినిమా చేయనున్నాడు, షూటింగ్ ఎప్పుడు మొదలు పెడతాడు, ఎప్పుడు పూర్తి చేస్తాడు అనే అనుమానాలు అందరిలో ఉన్నాయి. ఇప్పుడు అభిమానుల ఆనందాన్ని రెట్టింపు చేసేందుకు యంగ్ - టైగర్ ఏప్రిల్ 22 నుంచి కర్ణాటకలో జరగనున్న షూటింగ్ లో పాల్గొననున్నాడు. ఎన్టీఆర్ హైదరాబాద్ ను వదిలి కర్ణాటకకు వెళ్లాడు. ర్ణాటక వెళ్తూ ఎయిర్పోర్టులో తన నిర్మాతలతో మాట్లాడుతూ కనిపించాడు. ఆ సమయంలో ఎన్టీఆర్‌ని తమ కెమెరాలలో బంధించారు. ఎన్టీఆర్ లుక్ అయితే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడు లేనంత సన్నగా , స్టైలిష్ గా కనిపిస్తున్నాడు. జాకెట్ లాంటి షర్ట్, కళ్లకు అద్దాలు పెట్టు-కుని తన లుక్‌తో ఆకట్టుకున్నాడు ఎన్టీఆర్. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ సినిమాలో ఎన్టీఆర్ ను నీల్ చాలా కొత్తగా ప్రెజెంట్ చేయాలని చూస్తున్నట్టు- తెలుస్తోంది. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా ఆడియన్స్ కు నెక్ట్స్ లెవెల్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుందని చిత్ర యూనిట్ చెప్తోంది. ఇటీ-వల ఈ హై ఓల్టేజ్ యాక్షన్ మూవీ చిత్రీకరణ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ-లో మొదలైంది. ఈ క్రేజీ మూవీ సెట్స్‌లోకి ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు అడుగు పెడతాడా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఆ సమయం వచ్చేసింది. ఎన్టీఆర్ సెట్స్ లో అడుగుపెట్టబోతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేస్తూ.. మారణహోమానికి ముందు ప్రశాంతత.. అంటూ ఎన్టీఆర్ షూటింగ్ కోసం స్టార్ట్ అయిన వీడియోను షేర్ చేసింది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లలో నవీన్ యెర్నేని, రవిశంకర్, నందమూరి కళ్యాణ్ రామ్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్స్‌ను తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ యూనిక్ మాస్ విజన్‌తో ఎన్టీఆర్‌ను సరికొత్త మాస్ అవతార్‌లో చూపించబోతున్నారు. ఇది సినీ ఇండస్ట్రీలో సరికొత్త మైలురాయిని సృష్టించనుందని అంటున్నారు.

## మధురం సినిమా రివ్యూ




కాలేజ్ డేస్ లవ్ స్టోరీస్ పోయి... ఇప్పుడు స్కూల్ డేస్ లవ్ స్టోరీస్ వచ్చేశాయి! ఆ వయసులో పుట్టేది ప్రేమ కాదు ఇన్ ఫాచ్యుయేషన్ అని అంటారు సైకాలజిస్టులు. అయితే అలాంటి ఇన్ ఫాచ్యుయేషన్ జీవితకాలం పాటు ఉంటే దాన్ని ప్రేమ అనుకోవచ్చా!? టీనేజ్ లవ్ స్టోరీస్ మనకు కొత్త కాదు. కానీ టీనేజ్ లోకి ఎంటర్ కాని వారి ప్రేమకథలను సైతం చూడాల్సిన దారుణమైన పరిస్థితి వచ్చేసింది. అయితే ఏప్రిల్ 18న విడుదలైన 'మధురం' మూవీ టీనేజ్ లోకి ఎంటర్ అయిన ఓ అబ్బాయి, అమ్మాయి ప్రేమకథ.

**కథ ఏమిటంటే...**

ఈ టెండర్ లవ్ స్టోరీ కథ గురించి చెప్పుకోవాలంటే సింపుల్. ఆత్రేయపురంలోని ప్రభుత్వ పాఠశాలలో మధు (వైష్ణవి సింగ్) పదో తరగతి చదువుతుంటుంది. మధును క్లాస్ మేట్ రాజు (రాజేశ్ చికిలే) ప్రేమిస్తుంటాడు. కానీ లవ్ ప్రపోజ్ చేయడానికి ధైర్యం సరిపోదు. దాంతో తొమ్మిదో తరగతిలో ఉన్న ఫ్రెండ్ రామ్ (ఉదయ్ రాజ్)కు తన ప్రేమ గురించి మధుకు చెప్పమని రిక్వెస్ట్ చేస్తాడు. తీరా చూస్తే... మధు అప్పటికే తాను రామ్ ను ప్రేమిస్తున్నానని స్నేహితురాలికి చెబుతుంది. రాజు ప్రేమను పక్కన పెట్టేసి రామ్, మధు ఒకరిని ఒకరు ప్రేమించుకుంటారు. పదో తరగతి పూర్తి కాగానే మధు చదువుకోవడానికి సిటీకి వెళ్ళిపోతుంది. ఆమెను కలవడానికి పట్నంలోని కాలేజ్ కు వెళ్ళిన రామ్... మధు వేరొకరితో సన్నిహితంగా మెలగడం చూసి అపార్థం చేసుకుంటాడు. దాంతో వీరిద్దరి మధ్య ఊహించని అగాధం ఏర్పడుతుంది. ఒకరంటే ఒకరికి మనసులో ప్రేమ ఉన్నా... ఇగోని జయించలేని కారణంగా... దూరమైపోతారు. వారిలోని మధురమైన ప్రేమ కారణంగా వీరు చివరకు ఎలా కలిశారన్నదే ముగింపు.

# చిత్రోదయం

# రావణ పాత్ర కోసం యశ్ కసరత్తు





కేజీయఫ్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా మారిపోయిన యష్, కాస్త గ్యాప్ తీసుకొని ప్రస్తుతం టాక్సిక్ సినిమాలో నటిస్తున్నాడు. గీతు మోహన్‌దాస్ డైరెక్షన్‌లో ఈ సినిమా తెరకెక్కుతోంది. యశ్ 19వ సినిమాగా వస్తున్న దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదే సమయంలో యష్ రెండు భాగాలుగా తెరకెక్కబో తున్న హిందీ చిత్రం రామాయణ్‌లో రావణ పాత్ర వేయబోతున్నారు. కేజీఎఫ్' సిరీస్ సినిమాలతో రాఖీ భాయ్‌గా దేశ వ్యాప్తంగా తిరుగులేని అభిమానులను సంపాదించుకున్నాడు క్రేజీ స్టార్ యష్. ఈ సినిమాలతో కన్నడ ఇండస్ట్రీ వైపు యావత్ భారతం ఆశ్చర్యంతో చూసింది. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్ మీద ఎన్నో హోప్స్ పెట్టుకున్నారు ఫ్యాన్స్. అదుకని ఆలోచించి ఫైనల్‌గా లేడీ డైరెక్టర్‌తో 'టాక్సిక్' మూవీకి శ్రీకారం చుట్టిన యష్ అదే జోష్‌తో మరో మహత్తర సినిమాకు పూనుకున్నారు అదే 'రామాయణ'. నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ఈ భారీ మూవీని తన స్నేహితుడితో కలిసి యష్ కూడా నిర్మిస్తున్నారు. ఇక రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి సీతారాములుగా నటిస్తుండగా రావణ బ్రహ్మ పాత్రలో యష్ నటిస్తున్నారు. బాబిడియోల్ హనుమంతుడిగా కనిపించనున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ షూటింగ్ దాదాపుగా చివరి దశకు చేరుకుంది. అయితే తాజాగా 'రామాయణ' కోసం అన్నగారు ఎన్టీఆర్ సెంటిమెంట్ ఫాలోఅవుతున్నారట యష్. ఇంతకీ ఏంటా సెంటిమెంట్ అంటే.. చాలా వరకు పౌరాణిక సినిమాల్లో నటించే సమయంలో, రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా మన నటులు నియమ నిబంధనలు పాటించేవారట. ఈ విషయంలో అన్నగారు ఎన్టీఆర్ చాలా మందికి ఆదర్శంగా నిలిచారు. ఆయన నటించిన పౌరాణిక సినిమాల సమయంలో పాత్రని బట్టి ఆయన చాలా నిష్టగా ఉండేవారని ప్రచారం. ఆయన సెంటిమెంట్‌ని కొంత మంది ఇప్పటికి పాటిస్తున్నారు. దీంతో తొలి సారి రావణుడి పాత్ర కోసం యష్ కూడా ఆనాటి సెంటిమెంట్‌ని పాటిస్తుండటం విశేషం. నిష్టగా ఉంటూ పాత్రకు న్యాయం చేసేందుకు పాటుపడుతున్నారు.

# క్రీడోదయం

# ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ గేమ్ ఓవర్..

## అద్భుతం జరిగితేనే ప్లే ఆఫ్స్ ఛాన్స్

ఇప్పటికి ఐదు సార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఈ సీజన్‌లో మాత్రం గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. వరుస పరజయాలతో సతమతమవుతోంది. ఇప్పటివరకు 8 మ్యాచ్‌లు ఆడిన చెన్నై టీమ్ కేవలం రెండు విజయాలు మాత్రమే సాధించి పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఆదివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా ఘోర పరాజయం పాలైంది. ఏకంగా 8 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో ఓడిపోవడంతో చెన్నై ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపు లేనట్టే (%వీ× జం జూఖ). ముంబైతో ఓటమి అనంతరం మాట్లాడిన చెన్నై కెప్టెన్ ధోనీ (%మీా ణష్త్రశీఅఱ%) ఈ సీజన్‌లో చెన్నై కథ ముగిసినట్టే అన్నట్టు మాట్లాడాడు. లఖ్‌నవూపై గెలిచి గాడిన పడినట్టు కనిపించిన ధోనీ సేన ముంబైతో మ్యాచ్‌లో అన్ని రంగాల్లోనూ విఫలమై ఓటమి మూటగట్టుకుంది. దీంతో ఈ సీజన్‌లో ఎలిమినేట్ అయ్యే మొదటి జట్టుగా చెన్నై టీమ్ కనిపిస్తోంది. ఈ సీజన్‌లో చెన్నై టీమ్ తొలి ఐదు మ్యాచ్‌లను రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఆడింది. ఆ ఐదింట్లో కేవలం ఒక్క మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది. రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. రుతురాజ్ స్థానంలో మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్ అయినప్పటికీ పరిస్థితిలో మాత్రం మార్పు రాలేదు. విజయాలు అందలేదు. ఒక్క లఖ్‌నవూ మ్యాచ్‌లో గెలిచినప్పటికీ తర్వాతి మ్యాచ్‌లో పరాజయం ఎదురైంది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఇదే టీమ్‌తో మంచి కమ్ బ్యాక్ ఇస్తాం అని ఆశాభావం వ్యక్తం చేశాడు.



ప్రస్తుత పాయింట్ల పట్టికలో చెన్నై సూపర్ కింగ్స్ పదో స్థానంలో ఉంది. ఇంకా ఆరు మ్యాచ్‌లో మిగిలి ఉన్నాయి. ఆ ఆరు మ్యాచ్‌లలోనూ వరుసగా విజయాలు సాధిస్తే 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టేందుకు చెన్నై కూడా రేసులోకి వస్తుంది. అలాగే ఇతర జట్ల విజయాలు కూడా చెన్నై ప్లే ఆఫ్స్ అవకాశాలను ప్రభావితం చేస్తాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609